వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 24, అక్టోబర్, 2022 16 పేజీలు

## ఎంజీఎంలో మరోసారి పాము కలకలం





2లో..




పరకాల- ప్రభాతవార్త :
నేడు వెలుగుల దీపావళి. తామర పువ్వులో జన్మించి సర్వలోకులచే పూజించబడే నారాయణ ప్రియమయిన ఓ మహా లక్ష్మి నీకివే మా నమస్సుమాంజలి అంటూ నేడు లక్ష్మీదేవికి దీపాలతో పూజలు చేసి ప్రత్యేకమైన ఈ రోజు దీపావళి, సకల సంపదలను మాకు అందించే తల్లి అని కోరుకుంటూ అమావాస్య పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఇండ్లు వ్యాపార సముదాయాలను మామిడి తోరణాలు అరటి ఆకులు పూల హారాలు విద్యుద్దీపాలతో అలంకరించారు.



- చీకటి వెలుగుల రంగేళి..
- జీవితమే ఒక దీపావళి
- లక్ష్మీదేవికి విశేష పూజలు
- ముస్తాబైన ఇండ్లు, వ్యాపార సముదాయాలు
- సందడిగా మారిన మార్కెట్
- ప్రత్యేక ఆఫర్లతో ఆకట్టుకుంటున్న వ్యాపారులు

## ఎక్కడి చెత్త అక్కడే ..

- మేడారం సమీక్షలపై ఉలుకూ.. పలుకూ లేని అధికారులు ..?
- భక్తుల స్నానాలకు జంపన్నవాగులో ఏర్పాట్లు చేయాలి
- భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలి
- పూజారుల సమస్యలపై పరిష్కారం లేనట్లేనా ..?

తాడ్వాయి, ప్రభాతవార్త :
వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మినీమేడారం జాతర నిర్వహిస్తున్నారు. సమస్యలపై ఉలుకూ పలుకూ లేకుండా పోతున్నారు. జాతర పరిసరాల్లో చెత్తా చెదారం.. ఎక్కడివి అక్కడే అన్న చందంగా మారింది. శుక్ర, బుధ, శనివారాలలోనే కాకుండా ప్రతి రోజు వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు.








# దివ్వెల వెలుగుల దీపావళి



(మొదటి పేజీ తరువాయి..)

మరోమైపు పండుగ సమాగ్రి విక్రయాలతో మార్కెట్లో సందడి నెలకొంది. మహాలక్ష్మి సకల సందపలను మాకు అందించిన తల్లి అని కోరుకుంటూ దీపావళి అమావాస్య సందర్భంగా ఘనంగా పూజలు జరుపుతారు. వైకుంఠం నుంచి భూలోకానికి వచ్చిన రోజు దీపావళి పండుగ నిర్వహిస్తారు. భూలోకానికి వచ్చిన రోజు దీపావళి పండుగ నిర్వహిస్తారు. మహాలక్ష్మి భూలోకానికి వచ్చి ప్రతి ఇంటి కల తిరుగుతుందని భావిస్తారు. ఇంటి ముందు దీపాలు వెలిగించి స్వాగతిస్తారు. వ్యాపార సముదాయాలు సైతం ప్రత్యేకంగా దీపావళి, సందర్భంగా లక్ష్మి పూజలు నిర్వహించి దీపాలు వెలిగిస్తారు. ఏడాది పొడవును వచ్చిన లాభ నష్టాలను చూసుకుంటారు. ప్రత్యేకంగా పుస్తకాలను లక్ష్మీదేవి ముందు ఉంచి పూజలు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా లాభాలు రావాలని శుభ ముహూర్తాన లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు.

**విజయ ప్రాప్తిని అందించే దీపావళి....**

దీపావళి పర్వదినాన ఇదే అన్ని ప్రాప్తించే ఈ రోజు జరుపుకుంటారు. శ్రీరాముడు దీపావళి రోజున పట్టాభిషేకం జరుపుకున్నట్టు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు అభిషేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. అదేవిధంగా శ్రీకృష్ణుడు సత్యమాబతో కలిసి నరకాసురుని వధించినట్లు విజయ ప్రాప్తితో ద్వారకకు పుట్టిన రోజుగా దీపావళిని జరుపుకుంటారు. కేశవరాజు శభి చక్రవర్తి పాతాళ లోకానికి వెళ్లిన రోజులుగా కొన్ని ప్రాంతాల్లో జరుపుకుంటారు. గాలి పర్వదినం రాజు పితృదేవతలకు ప్రత్యేకంగా పూజించి దీపాలు వెలిగిస్తారు. పితృదేవతలు నరకలోకం నుంచి స్వర్గలోకానికి దీపకాంతి భారీగా చూపుతాయని భావిస్తారు.

**మహాలక్ష్మి పూజలకు ఎంతో ప్రాశస్త్యం...**

దీపావళి రోజు ప్రత్యేకంగా మహాలక్ష్మిని పూజించడం ఎంతో ప్రాశస్త్యం చెందింది. దీపావళి రోజున ప్రతి ఇంటిలో లక్ష్మిదేవత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా వ్యాపారస్తులు వ్యాపారాలు అభివృద్ధి చెందాలని లక్ష్మి దేవతలకు విశేష పూజలు నిర్వహిస్తారు. మహాలక్ష్మి పోదశ పూజలు నిర్వహించి వ్యాపార అభివృద్ధి చెందాలని భావిస్తారు. కొత్త పూస్తకాల నుంచి ఖాతా పుస్తకాలకు పూజలు నిర్వహిస్తారు. తమ వ్యాపారం చల్లగాచూడా తల్లి అనే ఆశీర్వదించూ తల్లి అని వేడుకుంటారు.

**పూలకు డిమాండ్....**

హిందు సన్ప్రదాయ పండుగల్లో పవ్వుల ఆచారం వస్తుంది. దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి పూలను తీసుకొచ్చారు. దీపావళి పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో పూల వ్యాపాం ప్రతి సంవత్సరం జరుపుతుండడంతో వ్యాపారులు ముందుగానే తీసుకొచ్చారు. బంతి, చామంతి, పూలు, అధిక సంఖ్యలో వచ్చాయి. బస్టాండ్, మార్కెట్ సమీపంలో వ్యాపార సముదాయాలు ఈ పువ్వులను దీపావళి పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో పూల కొనుగోలు ఊపందుకున్నాయి. బంతిపూలు 100 నుంచి 150 రూపాయలకు పెంచి అమ్ముతున్నారు. చామంతులు సైతం అధిక ధరలో అమ్మడి జరిగింది. పూల వ్యాపారులకు గిరాకి పెరిగింది.

**బాణా సంచా కొనుగోలు....**

దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మిదేవి పూజ అనంతరం ప్రత్యేకంగా చిన్న పిల్లలు పెద్దలు బాణా సంచా కాలుస్తారు. బాణా సంచా కోసం ప్రత్యేకంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియన్ కళాశాల మైదానంలో స్టాళ్ల ఏర్పాటు చేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా లక్ష్మీపూజ అనంతరం పటాకులు ఆనవాయితీగా వస్తుంది. దీంతో పటాకుల ధరలు ఆకాశాన్నంటాయి.

**సందడిగా మారిన మార్కెట్....**

లక్ష్మిదేవికి ప్రత్యేక పూజలు చేయించడానికి పూజకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు కోసం ప్రజలు రావడంతో మార్కెట్ సందడి నెలకొంది. పూలు పటాకులు పూజ సామాగ్రితో మార్కెట్ కలకళలాడింది.

**ప్రత్యేక ఆఫర్లతో ఆకట్టుకుంటున్న వ్యాపారులు....**

దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను వ్యాపారస్తులు ప్రకటించారు. దీంతో కొనుగోళ్లతో కిటకిటలాడాయి. వ్యాపారస్తులు ప్రత్యేకంగా ఆకర్షణ కోసం విద్యుద్ధీపాలతో ముస్తాబు చేశారు. దీపావళి పండుగ సందడి పట్టణంలో నెలకొంది.

# ఎక్కడి చెత్త అక్కడే ..





(మొదటి పేజీ తరువాయి..)

దేవతాదర్శనాలకు ముందుగానే జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేస్తారు. వాగు ప్రవాహం బాగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. స్నానఘట్టాలపై నల్లాలను ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుంది. అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అంటున్నారు. మినీ జాతర సమీపిస్తుంది. ఫిబ్రవరిలో జరిగే మినీ మేడారానికి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. అంతర్గత రోడ్లు ఇరుకుగా ఉన్నాయని, వాటిని వెడల్పు చేయించాలని పూజారులు కోరుతున్నారు. జాతర సమస్యలను మేడారం అదికారుల కమిటీకి వినతిపత్రం సమర్పించామని, అధికారుల కమిటీకి వినతిపత్రం సమర్పించామని పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు అన్నారు. జాతర కమిటీలో మండల స్పెషల్ ఆఫీసర్ అలెం అప్పయ్య, జిల్లా పంచాయతీ అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎండోమెంట్ ఈవో రాజేందర్ ఈ ఐదుగురిని కలిపి కలెక్టర్ కృష్ణఆదిత్య నియమించారు. మేడారంలో నెలకొని ఉన్న సమస్యలను కమిటీ అధికారులకు చెప్పాలని ఆదేశించారు. వారినికి ఒకసారి మేడారాన్ని సందర్శించి ఏమి పనులు చేపట్టేది అధికారులతో సమీక్ష నిర్వహించాలని అన్నారు. నివేదిక సమర్పించాలని, కావాల్సిన నిధులను విడుదల చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. జాతర కమిటీ మేడారం సందర్శించలేదు. జాతర వైపు కూడా కన్నెత్తి చూడడం లేదని అంటున్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని దుమ్ముగూడెం మండల పరిదిలోని పెద్దఆర్లగూడెం గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిభిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలోని వివిద గ్రామాలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజల కోసం ఉచిత మెగా వైద్యశిభిరం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ రోజు మనమంతా స్వేచ్ఛావాయువును ప్రశాంతంగా పీల్చుకోగలుతున్నామని, నిత్యం ప్రజల రక్షణకై సమసమాజ స్థాపన కొరకు పాటుపడి దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలు మరువలేనివని ఏఎస్పీ అన్నారు. సంఘ విద్రోహ శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి సంక్షేమం కొరకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు పట్ల అప్రమత్తంగా ఉండి శాంతిభద్రతలకు భంగం కలిగించినట్లు అయితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్యశిభిరం సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, సహస్త్ర చిల్డన్స్ క్లినిక్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో సుమారు 500ల మంది వైద్యపరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు. ఏజెన్సీలోని పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మెగా వైద్యశిభిరం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, ఎస్సైలు రవికుమార్, కేశవ్, వైద్యబృందాన్ని భద్రాచలం ఏఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, స్థానిక సర్పంచ్ కొర్సా సునీత, ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, మండలంలోని పలువురు ప్రజాప్రతినిదులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# పేదలకు భరోసా కల్పించిన పొంగులేటి

**అశ్వాపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త.**

ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆదివారం మొండికుంటలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మండలంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పొంగులేటి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ముందుగా, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి మాతృమూర్తి రామనర్సమ్మ జ్ఞాపకార్థం తుమ్మలచెరువు, వెంకటాపురం పంచాయితీలకు అందజేసిన ఫ్రీజర్‌ను పొంగులేటి చేతులమీదుగా ప్రారంభింపజేశారు. ఇటీవల మరణించిన గొందిగూడెం ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ భర్త నర్సింహారావు దశదిన కర్మలలో పాల్గొని, మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు తండ్రి సత్యనారా యణ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. చింతిర్యాల క్రాస్‌రోడ్డులో ఇటీవల మృతిచెందిన గర్భవతి కణితల భవాని దశదిన కర్మలకు హాజరై, మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు ఆర్థికసా యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీలు కమటం నరేష్, ఏనిక రవి, గొందిగూడెం సర్పంచ్ పాయం భద్రమ్మ నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి కృష్ణార్జునరావు పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్టర్ల సమావేశం

రామగిరి, అక్టోబర్23, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని కాంట్రాక్టర్లందరూ ఆదివారం స్థానికంగా సెంటినరీకాలనీలో సమావేశమైయ్యారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో గల సింగరేణి కాంట్రాక్టర్లు అందరు సమావేశమై వారి సమస్యలను చర్చించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కాగా నూతన కమిటీ ఏర్పాటును కాంట్రాక్టర్లందరి సంక్షమంలో 27న ఎన్నుకోవాలని తీర్మానించారని సమాచారం.

## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ

రామగిరి, అక్టోబర్23, ప్రభాతవార్త



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో గల శ్రీపాద భవనల్‌లో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆదేశాలతో ఎన్నుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో గల శ్రీపాద భవన్‌లో ఆదివారం తెలంగాణ ఉద్యోగుల పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆదేశాలతో ఎన్నికల అధికారులు గొధ అంజనేయులు, చిలుక శ్రీనివాస్‌ల పర్యవేక్షణలో నిర్వహించగా నూతన అధ్యక్షునిగా తుమ్మ మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక సారయ్య, కోశాధికారిగా కొలిపాక నాగేష్‌లను ఏకగ్రీవంగా సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. అదే విధంగా అసోసియేట్ అధ్యక్షులుగా అనబత్తుల కోటేశ్వర్‌రావు, గొధ అంజనేయులు, ఉపాధ్యక్షులుగా మహేశుని వెంకటేషం, వేముల తిరుపతి, మారత్తా నారాయణ, అడెపు శారధ, సహాయకార్యదర్శిగా తుమ్మ భరత్, మన్నాల ప్రసాద్, వేముల సతీష్, ఆర్గనైజర్ సెక్రటరీగా తాటిపాముల దత్తాత్రేయ, గుడిమల్ల సత్యానారాయణ, బొద్దల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా ఆడెపే రవి కుమార్, కార్యవర్గ సభ్యులుగా సంపత్, శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, అశోక్, క్రిష్ణలను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం అబివృద్ధికి నిరంతరంగా రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలతో పని చేస్తామని అన్నారు. సంఘంలోని సభ్యులకు ఎవరికైన సమస్యలుంటే తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం, రాజయ్యసమ్మయ్య, సత్యం, విట్టల్, ఆనంద్, సత్తయ్య తదితరులున్నారు.

## ఎండిన భారీ వృక్షంపడేందుకుసిద్ధం

రామగిరి, అక్టోబర్23, ప్రభాతవార్త

మండలంలోని సెంటినరీకాలని(పన్నూరు) ప్రధాన రోడ్డు పక్కన ఎండిన భారీ వృక్షం దర్శనమిస్తోంది. ఇది ఎప్పుడు కింద పడునో ఏ ప్రమాదం జరుగునోనని స్థానిక ప్రజలు చిన్నచిన్న దుకాణాల సముదాయం నిర్వహించుకునే బిక్కుబిక్కు మంటున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి



మండలంలోని మంథని పెద్దపల్లి ప్రధాన రోడ్డు సెంటినరీకాలని(పన్నూరు) వద్ద ఎండిన భారీ వృక్షం పడేదకు సిద్ధం దర్శనమిస్తోంది. దీంతో ప్రజలు భయాందోళనలో ఈ ప్రదేశం నుంచి ప్రయనిస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు భారీ వాహనాలు.జన సంచారంతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఒకవేళ అకస్మాత్తుగా ఈ ఎండిన భారీ వృక్షం కూలితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ వృక్షాన్ని తొలగించాలని కోరుతున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిదే శిని హర్షిత ఇటీవల అనారోగ్యానికి గురై మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 18వేల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు ఆదివారం ముత్తారంమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, వార్డు సభ్యులు ఆకోజు అశోక్, బైరి రాజు, బోనగారమేష్,కాంగ్రెస్ సీనియర్ నేతలు లక్కం ప్రభాకర్, మాజీ వార్డు సభ్యులు మండల రవిందర్, సల్పాల అయిలయ్య రత్న తిరుపతి, పుప్పాల కమలాకర్, తోడేటి శశి కుమార్, వీరగోని వీరయ్య గౌడ్, నందు, దొంగల గట్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వీరగోని అంజి, మేకలసంతోష్ తదితరులున్నారు.

## అర్థాంతరంగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులు

**- నిలిచిపోయిన రాకపోకలు**

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి-మేడిపల్లి రహదారి నిర్మాణ పనులు సంవత్సరాల కాలంగా కొన'సాగుతూనే ఉన్నాయి'. గత కొద్ది సంవత్సరాల క్రితం ఈ రోడ్డు నిర్మించాలని చందుర్తి మేడిపల్లి మండల ప్రజలు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం 2018 సంవత్సరంలో 19 కోట్ల 75 లక్షల రూపాయలను మంజూరు చేయగా ఇట్టి నిధులతో రోడ్డు పనులు ప్రారంభించారు. చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు రోడ్డు నిర్మాణం చేయవలసి ఉండగా మధ్యలో అటవీశాఖ భూమి ఉండడంతో నిర్మాణానికి బ్రేక్ పడింది. చందుర్తి గ్రామ శివారు నుండి మూడు కిలోమీటర్ల రహదారికి అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. మూడు కిలోమీటర్ల రహదారిలో ఐదు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవలసి ఉంది. ఒకరే శివారులో తాత్కాలికంగా పైపులు వేసి మట్టిపోసినప్పటికీ వర్షానికి కొట్టుకుపోయింది. కల్వర్టు వద్ద తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో ఇంతవరకు రెండు మండలాలకు రాకపోకలు జరిగాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో చందుర్తి, మేడిపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మూడు కిలోమీటర్ల రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి కల్వర్టు పనులు కూడా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఏదిఏమైనా అటవీశాఖ అనుమతుల పేరిట రోడ్డు నిర్మాణ పనులు కొన'సాగుతూనే' ఉన్నాయి.

## టీమిండియా గెలుపుతో సంబరాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ట్వంటీ ట్వంటీ క్రికెట్ వరల్డ్ కప్‌లో భాగంగా ఆదివారం రోజున పాకిస్తాన్ ఇండియా మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగి ఒక దశలో ఈ రన్ రేటును ఛేదించడం కష్టం అనుకుంటున్న తరుణంలో టీమిండియా విజయం సాధించిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో యువత టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. టీమిండియా పాకిస్థాన్‌పై మ్యాచ్‌లో విజయం సాధించి ముస్తాబాద్‌కు ముందస్తు దీపావళిని తీసుకొచ్చిందని యువకులు, పిల్లలు, పెద్దలు సంబురాల్లో మునిగిపోయారు.

## నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో హోంగార్డు మృతి

భీమదేవరపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త :



మండలంలోని ముత్తారం గ్రామంలో అనారోగ్యంతో గబ్బిట రమేష్ అనే హోంగార్డు మృతి చెందాడు. గత 15 సంవత్సరాలుగా హన్మకొండ జిల్లా వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హఠాత్తుగా మృతి చెందాడు. మృతుడికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు. హుస్నాబాద్ ఎమ్మార్పిఎస్ ఇంచార్జ్‌మాట్ల వేంకట్ స్వామి మృతి దేహానికి నివాళులర్పించివారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో 15 సంవత్సరాలు గా విధులను వర్తించి అనేక సేవలందించిన మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మృతుడి భార్యకు ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నడికూడ,ప్రభాతవార్త:

కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి పూరెళ్ళ రాజు అనే వ్యక్తి మృతి చెందిన ఘటన నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలో జరిగింది.వివరాల్లోకెళితే మృతుని తండ్రి పూరెళ్ళ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం తన కుమారుడు పూరెళ్ళ రాజుకు సంవత్సరం క్రితం పరకగొండ గ్రామానికి చెందిన అనన్యతో వివాహం కాగా డెలివరికి తన పుట్టింటికి వెళ్లిన కోడలు మళ్ళీ రాలేదు వారికి పాపా కూడా ఉన్నది.ఈ విషయంలో వారిద్దరి గొడవ కాగా క్షణికావేశంలో శనివారం అందాద మధ్యాహ్నం సమయంలో గ్రామ వాగు సమీపంలో పురుగుల మందు తాగి విషయం తన కోడలికి పోన్‌లో చెప్పగా వెంటనే మాకు తెలియజేయడంతో గ్రామంలోని కొంత మందితో వాగు వద్దకి వెళ్లి చూడగా పురుగుల మందు తాగి ఉన్నాడు.వెంటనే పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళగా అప్పటికే తన కొడుకు చనిపోయాడని డాక్టర్లు చెప్పారని తెలిపారు.తన కొడుకు తన భార్య కాపురానికి రావడంలేదని క్షణికావేశానికి గురై పురుగుల మందు తాగి చనిపోయాడని తెలిపారు. తదుపరి చర్యల కోసం పరకాల పోలీసులకు ధరఖాస్తు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా పిట్ల రాంగోపాల్

ముస్తాబాద్, ప్రభాతవార్త :

ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఎన్నికలు



నిర్వహించగా కార్యవర్గం మొత్తాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్షులుగా పిట్ల రాంగోపాల్, ఉపాధ్యక్షులుగా గీస శంకర్, జింక మల్లేషం, జెల్ల శ్రీకాంత్, గొడుగు శంకర్, గాడిచర్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా చాడ శ్రీనివాస్, కోశాధికారిగా రంజాన్ వెంకటేశ్, సహాయ కార్యదర్శులుగా గజ్జెల రాజు, గీస భిక్షపతి, కట్ట రవి, నందం, రమేష్, వెంకటి, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఈ కార్యక్రమంలో మామిండ్ల భూపతి, జెల్ల వెంకటస్వామి, గాడిచర్ల దేవయ్య, పోతిరెడ్డి రాజయ్య తదితరులు, ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# పరకాల వార్త

## 25న ఆలయం మూసివేత

**పరకాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



ఈ నెల 25న సాయంత్రం 5గంటల 7 నిమిషాలకు కేతుగ్రస్త సూర్యగ్రహణం సందర్భంగా శ్రీకంకుమేశ్వరస్వామి దేవస్థానమున ఉదయం 9గంటల నుండి గ్రహణ వేధ ఉన్నందున ఉదయం 9గంటల వరకు దేవాలయ కవాటబంధనం చేసి దర్శనాలు నిలిపివేసి గ్రహణానంతరం శైవశుద్ధి సంప్రోక్షణం చేసి మరుసటి రోజు ఉదయం ఐదు గంటల నుండి నిత్యనిధి దర్శనములు ప్రారంభించనున్నట్లు ఆలయ పూజారి కోమాల్లపల్లి సంపత్‌కుమార్ శర్మ, గందే వెంకటేశ్వర్లు తెలిపారు. భక్తులు గమనించి ఉదయం 9గంటల లోపు భోజనములు పూర్తి చేసుకొని గ్రహణ సమయమున జప అనుష్టానములు చేసుకోవాలని కోరారు. సూర్యగ్రహణ సమయుమున స్వాతీ నక్షత్ర తులారాశి జాతకులు గ్రహణ దర్శనము చేయకుండా మరుసటి రోజు స్వామివారిని దర్శించుకోవాలని చెప్పారు.

## అన్నారంలో కాంగ్రెస్ నాయకుల ప్రార్థనలు

**పర్వతగిరి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



దేశ సమైఖ్యత, సమగ్రత కోసం కాంగ్రెస్ అగ్రనేత రాముల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం ఉదయం తెలంగాణలోకి ప్రవేశించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం యాకుబ్‌బాబా దర్గాలో 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోడో యాత్రలో రైతులు పూజలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కిసాన్ కా ంరగెస్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు కోరారు. కేంద్రంలో నరేంద్రమోడి, రాష్ట్రంలో కేసిఆర్ పాలనకు చరమగీతం పట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మమేంద్ర, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గోడుగు బిక్షపతి, యూత్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్దన్నపేట నియోజకవర్గ అద్యక్షులు కొమ్ము రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

### - పట్టించుకోని అధికారులు

**రాయపర్తి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుంది. కానీ కొంత మంది అధికారులు మాత్రం త్రాగునీటి వృదాను మాత్రం అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా మిషన్ భగీరథ నీళ్లు వృదాగా పోతున్నాయి. మండలంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ పైపుల నుండి నీల్లు వృదాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నీరు వృథాగా పోవడంతో పాటు నీరు కలుషితం అవుతూ రోడ్డుపై మురికి గుంతలు ఏర్పడి దోమలు పెగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ పైపుల మరమ్మత్తులు చేపించి నీటి వృదాను అరికట్టాలని కోరుతున్నారు.

## శాంతి భద్రతలే లక్ష్యంగా పోలీసులు - డీసీపీ వెంకటలక్ష్మి

### -పరకాల పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



**పరకాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

సమాజం, భవిష్యత్తు తరాలు ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా శాంతి భద్రత లక్ష్యంగా పెట్టుకుంటున్నారని ఈస్ట్‌జోన్ డీపీసీ వెంకటలక్ష్మి అన్నారు. ఆదివారం పరకాల పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జీఎంఆర్‌గార్డెన్లట రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తొలుత డీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో పోలీసులు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటు విధులు నిర్వహిస్తున్నారన్నారు. దేశం కోసం ఎంతో మంది ప్రాణాలను అర్పించారన్నారు. రక్తదానం మహాదానమని, ఆదవలో ఉన్న వారికి ప్రాణదానం చేస్తున్నదన్నారు. అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం రేపటి తరాల మంచి భవిష్యతళ్ కోసం ప్రాణత్యాగాలు చేశారిన వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతి ఒక్కరు అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. అనంతరం ఏసీపీ జూపల్లి శివరామయ్య మాట్లాడుతూ అమరుల త్యాగ ఫలంగానే నేడు దేశం రాష్ట్ర ప్రజలందరు శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. పేద ప్రజలు, బాదితులకు సత్వర న్యాయం



అందించడం దర్మ, పక్షాన నిలిచి మెరుగైన సమాజం నిర్మాణమే లక్ష్యంగా పనిచేసినప్పుడే అమరుల త్యాగానికి నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల, శాయంపేట, ఆత్మకూరు సైఈలు, పుల్యాల కిషన్, గణేష్, శ్రీనివాస్, సబ్ డివిజన్ ఎస్ఐలు ప్రశాంత్, బాబు, శివకృష్ణ, హరికృష్ణ, వీరభద్రరావు, సిబ్బంది, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

**ఖానాపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల పరిషత్ అద్యక్షుడు వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. ఆదివారం రాగంపేట గ్రామంలోని చెరువులో చేపపిల్లలను వదిలారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని కులస్తులు ఆర్థికంగా ఎదగాలని సీఎం కేసిఆర్ ముదిరాజ్ సంఘానికి ఉచితంగా చేప పిల్లలను పంపిణి కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాషబోయిన ఐలయ్య, స్థానిక ముదిరాజ్ కులస్తులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘంలో అవకతవకలు... చోద్యం చూస్తున్న అధికారులు..

### – బాధ్యుడైన ఏపిఎం, సీఎలపై చర్యలు తీసుకోవాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



గ్రామైఖ్య సంఘంలో అవకతవకలు జరుగుతున్నా సంబందిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండలంలోని జల్లి గ్రామానికి చెందినకాట విమల కుమారస్వామి దంపతులు పేర్కొన్నారు. స్థానిక మహిళా సంఘంలో తము న భ్యురాలు ఉన్నామన్నారు. సంఘంలో అవక తవకలు నెలకొన్నాయన్నారు. దీనిపై సంబందిత అధికారులకు చెప్పినా ఎవరుపట్టించుకోవడం లేదన్నారు. 2002 నుండి ఇప్పటి వరకు సంఘంలో జరిగిన లావాదేవిలపై సమాచార హక్కు చట్టం ద్వారా ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. 30 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సిన అధికారులు 54 రోజులు గడిచినా ఇవ్వలేదన్నారు. కాగా ఎంపిడివో ఆదేశాల మేరకు సంబందిత ఏపిఎం ఈశ్వరయ్య, ఆడిట్ వెంకట్‌లు, స్త్రీనిధి బాద్యురాలు సరిత మొక్కుబడిగా విచారణ చేశారన్నారు. రుణాలు తీసుకున్న వారి నుండి డబ్బులు తీసుకుంటున్నారన్నారు. ఒక్కో మహిళా సంఘం నుండి సుమారు పదివేలకు పైగా అదనంగా డబ్బులు తీసుకున్నారన్నారు. స్థానిక సీఐ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అంతేగాక పది రోజుల క్రితం జరిగిన లావాదేవీలు సంవత్సరం రికార్డులో నమోదు చేయడం చిత్రంగా ఉందన్నారు. సంబందిత అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తుందన్నారు. కనీసం ప్రభుత్వం జారి చేసిన సమాచార హక్కు చట్టాన్ని గౌరవించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా సంబందిత జిల్లాఅధికారులు విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## టీమిండియా గెలుపుతో సంబరాలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



ట్వంటీ ట్వంటీ క్రికెట్ వరల్డ్ కప్‌లో భాగంగా ఆదివారం రోజున పాకిస్థాన్ ఇండియా మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగి ఒక దశలో ఈ రన్ రేటును ఛేదించడం కష్టం అనుకుంటున్న తరుణంలో టీమిండియా విజయం సాధించిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో యువత టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. టీమిండియా పాకిస్థాన్‌పై మ్యాచ్‌లో విజయం సాధించి ముస్తాబాద్‌కు ముందస్తు దీపావళిని తీసుకొచ్చిందని యువకులు, పిల్లలు, పెద్దలు సంబురాల్లో మునిగిపోయారు.

## అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి-మేడిపల్లి రహదారి నిర్మాణ పనులు సంవత్సరాల కాలంగా కొన'సాగుతూనే ఉన్నాయి'. గత కొద్ది సంవత్సరాల క్రితం ఈ రోడ్డు నిర్మించాలని చందుర్తి మేడిపల్లి మండల ప్రజలు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం 2018 సంవత్సరంలో 19 కోట్ల 75 లక్షల రూపాయలను మంజూరు చేయగా ఇట్టి నిధులతో రోడ్డు పనులు ప్రారంభించారు. చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు రోడ్డు నిర్మాణం చేయవలసి ఉండగా మధ్యలో అటవీశాఖ భూమి ఉండడంతో నిర్మాణానికి బ్రేక్ పడింది. చందుర్తి గ్రామ శివారు నుండి మూడు కిలోమీటర్ల రహదారికి అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. మూడు కిలోమీటర్ల రహదారిలో ఐదు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవలసి ఉంది. ఒర్రె శివారులో తాత్కాలికంగా పైపులు వేసి మట్టిపోసినప్పటికీ వర్షానికి కొట్టుకుపోయింది. కల్వర్టు వద్ద తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో ఇంతవరకు రెండు మండలాలకు రాకపోకలు జరిగాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో చందుర్తి, మేడిపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మూడు కిలోమీటర్ల రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి కల్వర్టు పనులు కూడా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఏదిఏమైనా అటవీశాఖ అనుమతుల పేరిట రోడ్డు నిర్మాణ పనులు కొన'సాగుతూనే' ఉన్నాయి.

## అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేయాలి

### -మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య

చొప్పండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మాల మహానాడు గ్రామకమిటిలను వేయాలని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామకమిటిలు వేసి పటిష్టనిర్మాణం చేపట్టాలని అన్నారు. దళిత సామాజిక వర్గాలన్ని ఐక్యం కావాలని అన్నారు. నవంబర్ మొదటి వారం వరకు మండలంలోని అన్ని కమిటిలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య, గౌరవ అధ్యక్షులు గొల్లగట్టయ్య, యువజన సంఘం అధ్యక్షులు కాయిత సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శి సందీప్, మండల ఉపాధ్యాక్షులు బత్తుల నర్సింహం, ప్రధాన కార్యదర్శి అశోద రాజయ్య, సహాయ కార్యదర్శి కల్లెంరాజు, పురుషోత్తం కనుకయ్య, కోశాధికారి పిట్ట నర్సయ్య, ప్రచార కార్యదర్శి మొగురం అజయ్, తదితరులు పాల్గోన్నారు.

## ఒపెన్ టెన్త్, ఇంటర్ చివరి గడువు నవంబర్ 10

చొప్పదండి ప్రబాతవార్త:



ఒపెన్ టెన్త్, ఇంటర్ గడువును పొడగించారని ఒపెన్ టెన్త్, ఇంటర్ డిఏఐ కో ఆర్డినేటర్భక్తు విజయ్కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోనిఎక్స్ లెంట్ పాఠశాలలో ఒపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వం తెలంగాణ ఒపెన్ స్కూల్ సోసైటి ద్వారా స్పెషల్అడ్మిషన్ డ్రైవ్ చెపట్టిందని అన్నారు. అసక్తిగల అభ్యర్థులు చొప్పదండి పట్టణంలోని ఎక్స్ లెంట్ స్కూల్లో సంప్రదించా లని మరిన్ని వివరాలకు 9652608597 నెంబరును సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనిఅన్నారు. నవంబర్ 10లోగా వారి దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

## హిందూ వైకుంఠదామానికి ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలి

రామడుగు ప్రభాతవార్త:



హిందూ వైకుంఠదామానికి వరద కాలువ దగ్గర నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని హిందు వైకుంఠదామ సాధన సమితి అధ్యక్షులు వేముల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో ఆదివారం అన్ని కుల సంఘాల సభ్యులతో కలిసి హిందూ వైకుంఠదామ సాధన సమితి కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గతంలో నిర్మించిన వైకుంఠదామములో అన్ని కులమతాల వారికి సౌకర్య కరంగా లేకపోవడంతోహిందూ వైకుంఠదామానికి ప్రభుత్వం ప్రత్యేక స్థలం కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తీవ్ర ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హిందూ వైకుంఠ సాదన సమితి ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. నూతనంగా ఏర్పడిన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా కట్కోజ్వల నాగరాజు, ఉపాధ్యాక్షులుగా అనుపురం పర్శరాం, గౌరవ అధ్యక్షులుగా బైరి వీరేశం, సహాయ కార్యదర్శిగా సముద్రాల శ్రీనివాస్, ముఖ్య కార్యదర్శులుగా మ్యాడారం వీరయ్య, వేముల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా శేకల్ల హరిహరాచారి, సభ్యులు సింగసాని మల్లేశం, చేవుటు భద్రయ్య, బ్రహ్మన్న, సిరిపురం లక్ష్మినారాయణ, గాలిపెల్లి రాజు, సలహాదారులుగా వడ్లూరి శంకరాచారి, భీమనాతిని మునిందర్,వేముల శివశంకర్, లంకోజు భరత్, అనుపురం శ్రీనివాస్, పూరెల్ల శ్రీకాంత్, తదితరులు ఎన్నికయ్యారు.

## పాక్పై విజయం పట్ల సంబరాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

టి 20 వరల్డ్ కప్ మ్యాచ్లో మ్యాచ్లో పాక్పై భారత్ విజయం సాధించిన సందర్భంగా మండలంలోని మోహన్రావుపేట గ్రామంలో యవకులు తపాచూలూ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. టి 20 వరల్డ్ కప్ మ్యాచ్లో భారత్ చిరకాల ప్రత్యార్థి పాకిస్తాన్ పై 4 వికెట్ల తేడ తో ఘన విజయం సాధించడంతో యువకులు సంబరాలు చేసుకున్నారు.ఇదే పూర్తితో టీం ఇండియా టి 20 వరల్డ్ కప్ను సాధించాలని యువకులు అశభవం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తుపాకుల రాజేశం, జంగిలి రాము,పొట్టవత్తిని వెంకటేష్,కామని శేఖర్,బీనవేణి రాజేష్ పలు యవకులు పాల్గొన్నారు.

## సేవా కేంద్రంలో దీపావళి వేడుకలు

కోరుట్ల ప్రభాతవార్త:



బ్రహ్మకుమారీస్ కోరుట్ల శాఖ సేవా కేంద్రంలో దీపావళి వేడుకలు నిర్వహించారు. కోరుట్ల అర్డిఓ వినోద్కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసం దర్భంగా సేవా కేంద్రం ఇంచార్జి రాజేశ్వరి దీపావళి ప్రాముఖ్యతను వివరిస్తూ పరమాత్మ,యొక్క సత్యజ్ఞానం పలు అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీ,కుమారులు పాల్గొన్నారు.

## దళిత మోర్చా ఆధ్వర్యంలో బస్తీ సంపర్క్ అభియాన్

రామడుగు ప్రభాతవార్త:



దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్ ఆధ్వర్యంలో ఆదివారం బస్తి సంపర్క్ అభియన్, మోడి ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకువివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా షానగర్,కోరుటపల్లి, మోతె గ్రామాల్లోని ఎస్సీ కాలనీలలో కేంద్రప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితులుగా దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిది ప్రశాంత్, రామడుగు మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కోశాధికారి వైద్య రామానుజన్ చొప్పదండి అసెంబ్లి కన్వీనర్ పెరుక శ్రావణ్కుమార్, హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ నేతలు రైతులను నిరుద్యోగులను సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు రాంకిషన్, తిరుమలాపూర్ఎంపిటిసి మోడి రవీందర్, షానగర్ ఎంపిటిసి కొత్త పద్మ, వెంకటేష్, బిజెవైఎం మండల అధ్యక్షులు దూరిశెట్టి రమేష్, సీనియర్ నాయకులు అంజిబాబు, అంబటి నర్సింగరావు,బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, ఐటి సెల్మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బిజెవైఎం ఉపాధ్యాక్షులు మేకల స్వామి, దేవరాజ్ రోహిత్సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## పోలీసుల త్యాగాలు మరువలేనివి

### - సిఐ

వీణవంక, ప్రభాత వార్త:




దేశ ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలు మరువలేనివని జమ్మి కుంట రూరల్ సిఐ సురేష్ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఆదివారం వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల స్మారకార్థం మండలంలోని కోర్కల్ గ్రామ లక్ష్మి నరసింహ స్మారకార్థం గుట్ట ఎక్కడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఇల్లందకుంట ఎస్ఐ తిరుపతి, గ్రామ సర్పంచ్ మర్రి వరలక్ష్మి స్వామి, ఎంపిటిసి సంఘ స్వరూప సమ్మయ్యలతో పాటు గ్రామ వివిధ నేతలు, యువకులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమమే టీఆర్ఎస్ పార్టీ ధ్యేయం

### -దళితసంఘ నాయకులు పారునంది జలపతి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా చండూర్ మండలం ధోనిపాముల గ్రామంలోని దళత కాలనీ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా బేడాబుడగ జంగాల కాలనీ వాసులతో చర్చచేసి మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఐకమత్యంతో ముందుకు సాగుతూ అందరి ఓట్లు టీఆర్ఎస్ పార్టీకి పడేలా కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలు ఆర్థికంగా పరిపుష్టత కావడంతో దళితుల ఆర్థిక మెరుగుకై దళితబంధు పథకాన్ని తీసుకుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అందుకు మనమంతా దళిత సామాజిక వర్గాల తరపున మనమంతా ఏకమై పార్టీ గెలుపు కోసం కృషి చేసేలా సన్నద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆలేటి బిక్షం, కొండపల్లి శివరాములు, ఇప్ప లక్ష్మయ్య, గిరి, యాదయ్య, ముత్యాలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నియామకం

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేణిగుంట గ్రామానికి చెందిన కుంబాల రజితను నియమించినట్లు సంఘం జాతీయ రాష్ట్ర ప్రతినిధులు మామిడిపల్లి బాపయ్య, మెడి మహేష్, కోమురయ్య, రామచంద్రం, రమేష్ ప్రకటించారు.

## రక్తదానం చేసిన రావరాజు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి మాదాడి రమేష్రెడ్డి జన్మదినం సందర్భంగా కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రావరాజు ఇండియన్ రెడ్క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో రక్తదానం చేశారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన కంకణాల ఒదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు జెట్టి సతీష్,జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్కు తెలుపగా వెంటనే స్పందించి మృతురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో జెడ్పిటిసి బొద్దుల ముందుంటాడన్నారు. టిఆర్ఎస్ నాయకులు,టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జెట్టి సతీష్,ముదిరాజ్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు కనుకుంట్ల స్వామి,మాజీ సర్పంచ్ కనుకుంట్ల కొండయ్య,తీగల రమేష్,లచ్చయ్య, ఆకుల వెంకటేశం, కనుకంట్ల రాజయ్య,కనుకుంట్ల శంకరయ్యను అందించారు.

# క్వాలీఫై అయిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రత్యేక కోచింగ్

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్**



మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆధ్వర ్యంలో 60రోఉల పాటు ప్రత్యేక కోచింగ్ నిర్వహించగా దానిలో శిక్షణ పొందిన వారు ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలో క్వాలీఫై అయినవారికి ఈనెల 28నుండి మంథనిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో అర్హత సాధించిన విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉదే ్దశంతో హైదరాబాద్‌కుచెందిన ప్రత్యేక కోచింగ్ నిర్వాహకులతు మంథని నియోజకరవర్గంలోని మంథని, కాటారం కేంద్రాల్లో ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబు తన స్వంతఖర్చులతో 60రోజుల పాటు శిక్షణ ఇప్పించాడని ఆయన తెలిపారు. మంథని లో 1000మందికిపైగా ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకోగా వారిలో 150మంది ఎస్సై, కానిస్టేబుల్ ఉదో ్యగాల కోసం పరీక్షలోక్వాలీఫై అయ్యారని ఆయన ఆయన తెలిపారు. అదేవిధంగా కాటారంలో 350మంది కోచింగ్ తీసుకోగా 50మందిడికి పైగా క్వాలీఫై అయ్యారని ఆయన తెలిపారు. క్వాలీఫై అయిన విద్యార్థులకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పక్షాన ఆయన అభినందనలు తెలిపారు. కాగా త్వరలో క్వాలిఫై అభ్యర్థులకు నిర్వహించే ఈవెంట్స్‌కు మంథని ప్రభుత్వ జూనియార్ కళాశాల ఆవరణలో అనుభవజ్ఞులైన ట్రైనర్స్‌తో ఉచితంగా శిక్షణ ఇప్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని క్వాలిఫై అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, సీనియర్ నాయకులు శశిభూషణ్‌కాచే, జంజర్ల శేకర్,లైశెట్టి రాజు, ఇందారపు అనిల్ తదితరురులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనం

సుల్తానాబాద్, ప్రభాతవార్త



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో నివసిస్తున్న పద్మశాలి కుటుంబ సభ్యులందరూ కలిసి మొట్టమొదటి పద్మశాలి ఆత్మీయ కుటుంబ సమ్మేళనాన్ని దుబాయ్ లోని షెరటాన్ హోటల్ లో అంగరంగ వైభరంగా జరుపుకున్నారు. యూఏఈలో నివసిస్తున్న వందకు పైగా పద్మశాలి కుటుంబాలు సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేశారు. ఈ కార్యక్రమాన్ని యూఏఈ లోని పద్మశాలి ప్రముఖులైన ప్రమోద్ పిల్లమారి సతీసమేతంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పద్మశాలి కుటుంబాలకు చెందిన ఎంతోమంది పిల్లలు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విజేతలకు, కార్యక్రమంలో పాలుపంచుకున్న పిల్లలందరికీ బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరూ తమ పిల్లలతో ఎంతో ఉత్సాహంగా ముందుక వచ్చి ఉమెన్ వింగ్ వారు ఏర్పాటు చేసిన ర్యాంప్ వాక్ లో పాలు పంచుకోవడం ఈ కార్యక్రమానికి ప్రద్యేక ఆకర్షనగా నిలిచింది. దుబాయ్ లోని నేత ఈవెంట్స్, నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ యూఏఈ చాప్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా నేత ఈవెంట్స్, నార్త్ అమెరికన్ సద్మశాలి అసోసియేషన్ యూఏఈ చాప్టర్ కోర్ కమిటీ మీటింగ్ లో శ్రీ రవిచంద్ర గుత్తికొండ నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ యూఏఈ చాప్టర్ డెరెక్టర్ గా కోర్ కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుబాయ్ లో జిరిగిన ఈ మొట్టమొదటి పద్మశాలి ఆత్మీయ కుటుంబ సమ్మేళనాన్ని నేత ఈవెంట్స్, నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ యూఏఈ చాప్టర్ కోర్ కమిటీ తరుపున లక్ష్మీనారాయణ క్యాథమ్, మార్కండేయ కోడి, నరహరి గంగుల, డాక్టర్ నారాయణ దేవనపల్లి, ప్రజ్వల్ బండారి, ప్రమోద్ పిల్లమారి, ప్రవీణ్ తల్లా, రమేష్ బైర్, రవిచంద్ర గుత్తికొండ, డాక్టర్ శరత్ చంద్ర పిల్లలమర్రి, శ్రీకాంత్ జక్క, శ్రీనివాస్ అడ్డగట్ల, శ్రీనివాస్ బైరి, శ్రీనివాస్ కొండ, సుధీర్ తుమ్మా, విజయ్ కుమార్, చిట్టిమల్ల తదితరులు ఎన్నో వ్యయప్రయాసలను అధిగమించి సఫలీకృతం చేయడం కోసం శ్రమించిన తీరు ఎంతో ప్రశంసనీయం, భావితరాలకు ఆదర్శమన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



సుల్తానాబాద్,ప్రబాతవార్త

బెస్ట్ రన్నర్స్ కమ్యునిటీ సర్వీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్ల సుల్తానాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు 75మందికి దీపావళి పండుగను పురస్కరించుకొని నిత్యావసర సరుకుల కిట్లును సంస్థ సభ్యుడు కోలేటి సతీష్ ఆధ్వర్యంలో సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ తమ్ముడు కోలేటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు సరుకుల కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో 15మందితో కలిసి స్థాపించిన సంస్థ 550మంది స్నేహితుల ఆధ్వర్యంలో ప్రస్తుతం సంస్థ నడుస్తుందని, స్వచ్చంద సంస్థతో ఎంతో మందికి హాస్పటల్ ఖర్చులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన ఎడ్యుకేషన్ పుస్తకాలు, కంప్యూటర్స్, ఎన్నో అందించడం జరుగుతుందని అన్నారు. ఏడాదికి 60లక్షల రూపాయలతో సంస్థ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ఇంతమంది కలిసి తమ సొంత డబ్బులను పోగుచేసుకొని సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చించడం ఎంతో పెద్ద గొప్ప విషయమన్నారు. ఇటీవల కరీంనగర్ కు చెందిన ఒక పాపకు హార్ట్ ప్లాంటేషన్‌కు 18లక్షలు ఖర్చుతో సైతం ఆపరేషన్ చేయించడం జరిగిందన్నారు.సంస్థ సభ్యులు సతీష్ మాట్లాడుతూ కార్మికులు తమ పిల్లలను చదివించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ముత్యం రమేష్, పారుపల్లి గుణపతి, బిరుదు రాధాకృష్ణ, లింగమూర్తి, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రద్దు చేయాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలు, ఉత్పత్తులపై విధించిన 5శాతం జిఎస్టిని రద్దు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. ప్రధానికి లక్ష ఉత్తరాలు పంపించాలని మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు అదివారం సిరిసిల్ల పట్టణంలోని బివైనగర్ జెండ వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలు ఉత్పత్తులపై జిఎస్టి ఎత్తివేసేంత వరకు అందరు ఉత్తరాలు పంపించాలని అన్నారు. చేనేత వస్త్రాలను కాపాడుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 5శాతం జిఎస్టిని వేసి చేనేత రంగాన్ని కుదేలు చేస్తుందని అన్నారు.మంత్రి కేటిఆర్ కేంద్ర ప్రభుత్వనికి సమస్యలను వివరించిన వాటిని పరిష్కరించడం లేదు కాని జిఎస్టిని విధించడం జరిగిందన్నారు. సామన్యలపై భారం పడేల పాలుపై కుడా జిఎస్టి విధించడం జరిగిందన్నారు.జీఎస్టిని రద్దు చేసేంత వరకు నేత కార్మికులందరు ఉత్తరాలు రాయలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు, మాక్స్ సంఘాలు, ఎస్ఎస్ఐ నాయకులు పాల్గొన్నారు.

# బాలికకు చేయూతనిచ్చిన నేస్తం సంస్థ



సుల్తానాబాద్,ప్రభాతవార్త

మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి స్వాతిక తల్లిదండ్రులు ఆర్థిక కారణాలతో ఆత్మహత్య చేసుకున్నారు. బాలిక నానమ్మ దగ్గర ఉంటూ ఇన్ని రోజులు కాలం వెళ్ల దీసింది. నానమ్మ సైతం ఇటీవల మరణించడంతో బాలిక అన్న భార్గవ్ కుటుంబ పోషణ చూసుకుంటున్నాడు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సాత్విక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థితిని చూసి నా నేస్తం స్వచ్ఛంద సంస్థ సభ్యులు 20వేల రూపాయల నగదు, 5వేల నిత్యావసర సరుకులు కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కార్యదర్శులు బూర్ల వెంకటేశ్వర్లు, కట్ల సత్యనారాయణ, వీరగోని లక్ష్మీనారాయణ, రంగు రాములు, శ్రీనివాస్, మాతంగి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం అందించాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ప్రభుత్వ సంక్షేమ హస్టల్స్‌లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్టినేటర్ కంచర్ల రవి గౌడ్ అన్నారు.అదివారం జిల్లా కేంద్రంలోని బీసి విద్యార్థి సంఘం అధ్వర్యంలో హాస్టల్స్‌లను సందర్శించారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన అహారం అందించాలని అన్నారు. దారుణంగా విద్యార్థులకు వసతి గృహలలో సౌకర్యాలు కల్పిస్తున్నారని అరోపించారు. చలికాలం ప్రారంభం అవుతున్నందున విద్యార్థులకు దుప్పట్లు అందించాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున అందోళన చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి ప్రకాష్,నరేష్, నవీన్, రితిష్,విజయ్,రుతీక్ పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీ విజేతలకు బహుమతి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతకు ముత్తారం ఎస్ఐ బేతి రాములు చేతుల మీదుగా ఆదివారం బహుమతి ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన ఓడేడులోపూజ చైతన్య, ఖమ్మంపల్లిలో స్నేహిత, పోతారంలో సుస్మిత, అజయ్‌లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జయపాల్‌రెడ్డి మిత్రమండలి డప్పుల పంపిణి

ప్రభాతవార్త, గంగాధర



గంగాధర మండలం కొత్త జయపాల్‌రెడ్డి మిత్రమండలి ఆద్వర్యంలో ఆదివారం డప్పుల పంపిణి చేశారు. కళాకారులకు 20వేల రూపాయల విలువగల 16 డప్పులను పంపిణి చేశారు. సేవా కార ్యక్రమాలలో బాగస్వాములై ఆదుకుంటున్నందకు మిత్రమండలి సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సభ్యులు జాగిరపు శ్రీనివాస్‌రెడ్డిమీస తిరుపతి, జవ్వాజి సుధాకర్, మేందర్, లింగయ్య, హరిష్, రవి, కనకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

## కనీస వేతనం, గ్రాట్యుటి అమలు చేయాలి

## సీఐటీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం మరియు గ్రాట్యుటిని అమలు చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ అన్నారు. స్థానిక బీఆర్ ఫంక్షన్ హాల్ నందు రెండవ జిల్లా మహా సభలను ఆదివారం సరోజన, పద్మారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పద్మ హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. కేంద్ర





ప్రభుత్వం ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తూ రాబోయే రోజులలోఎత్తివేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపి ంచారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్ వాడీలకు రిటేయిం ్మెంట్‌బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి ఫెండింగ్‌లో ఉన్న టీఏడీఏలు అందించాలని డిమాండ్ చేశారు. బిఎల్‌వో విధులు ఇతర శాఖల వారికి కేటాయించాలన్నారు. ఫెండింగ్‌లో ఉన్న గ్యాస్ బిల్లులు, అంగన్‌వాడీ కార్యాలయం అద్దెలు, ఆరోగ్య లక్ష్మీ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రతిపాధనతో సంబంధం లేకుండా ప్రతి మినీ అంగన్‌వాడీ కేంద్రాన్ని మెయిన్ సెంటర్‌గా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, కార్యదర్శి రత్నం రాజేందర్, బాలోజు రమేష్, కె. సమ్మక్క, ప్రేమ కుమారి, జమునా రాణి, సూరమ్మ, రేణుక, వనమాల, రజిత, పార్వతి, వెంకట రమణ, స్వరూప, విజయలక్ష్మీ, భిక్షావతి,రాధిక, రమ పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీలలో విద్యార్థులకు దరఖాస్తుల ఆహ్వానం

*ఏటూర్‌నాగారం,అక్టోబర్ 23, ప్రభాతవార్త:*

అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు తెలంగాణ పోలీస్‌లు ఆన్‌లైన్‌లో (తెలుగు, ఉర్దు, ఇంగ్లీష్) భాషలలో పలు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పోలీస్ కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కనడం జరిగింది.

ఈ పోటీలు రెండు విభాగాలలో నిర్వహించ బడుతాయని మొదటి విభాగం 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ' రోడ్డు ప్రమాదాలు నివారించడంలో పౌరుల పాత్ర ' అనే అంశంపై నిర్వహించబడునని, రెండవ విభాగం డిగ్రీ మరియు ఆ పై విద్యార్థులకు ' సైబర్ నేరాలను నిరోధించడంలో పౌరులు మరియు పోలీసుల పాత్ర' అనే అంశంపై నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. మీ వ్యాసాన్ని ఆన్ లైన్‌లో సమర్పించడానికి ఈ క్రింది పద్ధతిని అనుసరించాలని తెలిపారు.

1. హెచ్‌టిటిపిఎస్:// ఎఫ్‌ఓఆర్‌ఎంఎస్. జిఎల్‌ఇ/వై5కెకె13 డబ్లూకెపిక్యూవైవిజిఎఎఫ్‌డబ్ల్యూ16లాగిన్‌నై
2. మీ పేరు, తరగతి మరియు ఇతర వివరాలను నమోదు చేయాలని,
3. మీ వ్యాసాన్ని పేర్కొన్న ప్రదేశంలో పదాల పరిమితి మించకుండా సమర్పించాలి.
4. మీ వ్యాసాన్ని సమర్పించడానికి ఈనెల 24వ తేదీ ఆఖరు గడువని, పేర్కొన్నారు.

జిల్లా కమిషన్ ఎంపికకక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు సంబంధి పోలీస్ సూపరింటెంట్ / కమిషనరేట్ అధికారిక సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని జిల్లా మరియు కమిషనరేట్ల స్థాయిలలో బహుమతులు గెలుపొందిన వ్యాసాలలో నుంచి ఉత్తమ మూడు వ్యాసాలను రాష్ట్రంలో మొదటి మూడు ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి చేయూత అందించిన పూర్వవిద్యార్థులు

*జఫర్‌గడ్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*

కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో మృత్యువాత పడడంతో మేమున్నామంటు ఆ కుటుంబాలకు చేయూత అందించిన పూర్వ విద్యార్థులు జఫర్‌గడ్ మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 1993 టెన్త్‌క్లాస్ బ్యాచ్‌కు సంబంధించిన క్లాస్‌మెంట్స్. అందరితో కలిసి చదువుకున్న ఎల్లకంటి నరేందర్ అనారోగ్యంతో మృతిచెందగా తోటి మిత్రులందరు కలిసి వారి కుటుంబానికి భరోసానిస్తూ నరేందర్ కుమార్తె పేరుమీద రూ.50వేలు ఫిక్స్‌డ్‌డిపాజిట్ చేసి కుటుంబ అవసరాల కోసం రూ.11వేలు నగదు అందించారు. కుటుంబానికి మిత్రులు అందరు కలిసి ఎల్లవేళలా చేదోడు వాదోడుగా ఉండి వారి పిల్లల చదువులో భాగస్వాములై వారికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా జఫర్‌గడ్ గ్రామానికి చెందిన పాలకుర్తి నమశ్శివాయ రూ.5వేలు ఆర్థికసాయాన్ని చిన్ననాటి మిత్రుని కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో కన్న రాజు, కీర్తి సంతోష్‌కుమార్, ఓం నమశ్శివాయ, వి.రాజ్‌కుమార్, తాటికాయల బాబు, బుడిగె సురేష్, ఎండి.అబ్బాస్‌ఖాన్, అలుగోజు నాగచారి, వేముల శ్రీనివాస్, జలాల్పురం చింతకింది వెంకటేశ్, తాటికాయల పటూరి శ్రీనివాస్, మారపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

*జనగామ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*

బీఆర్.అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫోటోసాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశరాములు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జ్ఞాన సమాజ స్థాపనకై, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ప్రతీ ఆదివారం జ్ఞానమాల జ్ఞానదర్శనం కార్యక్రమం చేపట్టారు. 111ఆదివారం జ్ఞాన మాల సోషల్ వెల్ఫేర్ మేనేజ్మెంట్ హాస్టల్ వార్డెన్ చింత రాంనర్సయ్య వేశారు.కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటోసాధన సమితినాయకులు గాజుల చందు, తాళ్లపల్లి సైదులు, వి.నర్సింహా, ఎ.అర్జున్, పి.సుమన్, డి.ఉమేష్, వి.అఖిల్, వి.శివాజీ, ఎం.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.






# నెల్లుట్లలో శాలివాహనసంఘం నూతన కమిటీ ఎన్నిక

*లింగాలఘణపురం, అక్టోబరు 23, ప్రభాతవార్త:*

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో కుమ్మరి సంఘం(శాలివాహన సంఘం) గ్రామ నూతన కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. నెల్లుట్ల శాలివాహన సంఘం నూతన గ్రామ అధ్యక్షులుగా దామెర రమేష్, గౌరవ అధ్యక్షులుగా దామెర రమేష్, ఉపాధ్యక్షులుగా దామెర నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా దామెర ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా దామెర నర్సిం హులును ఎన్నుకోగా, కార్యవర్గ సభ్యులుగా దామెర మల్లయ్య, దామెర రాజు, దామెర మమేందర్, దామెర నాగరాజు, దామెర నర్సింహులు, దామెర నాగరాజు, దామెర నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీ రెండుసంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు.




# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

*జనగామ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*





బీఆర్.అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫోటోసాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశరాములు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జ్ఞాన సమాజ స్థాపనకై, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ప్రతీ ఆదివారం జ్ఞానమాల జ్ఞానదర్శనం కార్యక్రమం చేపట్టారు. 111ఆదివారం జ్ఞాన మాల సోషల్ వెల్ఫేర్ మేనేజ్మెంట్ హాస్టల్ వార్డెన్ చింత రాంనర్సయ్య వేశారు. కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటోసాధన సమితినాయకులు గాజుల చందు, తాళ్లపల్లి సైదులు, వి.నర్సింహా, ఎ.అర్జున్, పి.సుమన్, డి.ఉమేష్, వి.అఖిల్, వి.శివాజీ, ఎం.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.


# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ, ఆర్థిక సహాయం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన కాంపెల్లి కొమురయ్య, అదే విధంగా అనారోగ్యంతో మృతి చెందిన పడాల రాజమల్లుల కుటుంబాలను ఆదివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మరణించిన తీరును తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి, అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డితో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రతి వ్యక్తి ఎదుగుదలకు ఉపాధ్యాయుడే దిక్సూచి



**నల్లబెల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

విద్యలో రాణించిన ప్రతి వ్యక్తికి ఆ విద్య నేర్పిన ఉపాధ్యాయుడే దిక్సూచి అని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారాం పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రైవేటు ఉపాధ్యాయుడు మామిడాల ఉమేష్‌ను శాలివాహన సంఘం(కుమ్మరులు) ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ రాజారాం మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విద్యలో రాణిస్తే ఎంతటి కష్టతరమైన సమస్యనైనా పరిష్కరించి అధిగమిస్తాడని ఆయన గుర్తు చేశారు. విద్యార్థుల ఎదుగుదలకు కారకులైన ఉపాధ్యాయులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు అందరి కంటే ఎక్కువగా గర్వపడేది, సంతోషించేది ఉపాధ్యాయులే అని ఆయన తెలిపారు. అనంతరం శాలివాహన(కుమ్మరులు) మండల ప్రధాన కార్యదర్శి వడ్లూరి విష్ణు, ప్రజాప్రతి, కార్యదర్శి వడ్లూరి సత్యంప్రజాపతి సమక్షంలో ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, నాటి విద్యార్థులు సామల అశోక్, దేవేందర్, రాజు, శివప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

కావాల్సిన రుణాలు మంజూరు చేయాలంటూ ఇబ్బంది పెడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని జల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళా సంఘాల బాధ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయం వద్ద ఆదివారం ఆందోళన చేపట్టి అనంతరం ఫిర్యాదు చేశారు. ఇదే గ్రామానికి చెందిన కాట కుమారస్వామి అనే వ్యక్తికి గతంలో రూ.1లక్ష రుణాలు వచ్చాయన్నారు. అవే కాకుండా మరో మూడు లక్షలు ఇవ్వాలని సీఎను బెదిరింపులకు గురి చేస్తున్నాడన్నారు. అంతేగాక కావాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసి ఇబ్బంది పెడుతున్నారన్నారు. దీనిపై గతంలోనే అధికారులు విచారణ చేపట్టి సమాచారం ఇచ్చారన్నారు. అధికారుల సూచనలు, ప్రభుత్వ నిబంధనల మేరకు సంఘాలను కొనసాగిస్తున్నామన్నారు. అంతేగాక అవినీతి ఆరోఫణలపై ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అంతేతప్పా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేయడం మంచిదికాదన్నారు. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కడ్డూరి హైమ, భవాణి గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు మల్లికాంబ, తండ సుజాత, స్వరూప, ఎండి.ఫర్జానా, గొర్రె సరిత, విద్య, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## గీతాకార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



**నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

నర్సంపేట మండలంలోని దాసరిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి చనిపోయిన వల్లాల నందయ్యగౌడ్ కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం మంజూరి చేసి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మృతి చెందిన నందయ్య గౌడ్ ప్రార్థీవదేహం వద్ద నివాళ్లు అర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను రమేష్‌గౌడ్ పరామర్శించటం జరిగింది. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గీతవృత్తి రోజు రోజుకు ప్రమాదకరంగా మారిందన్నారు. తాటిచెట్టుపై నుంచి పడిన గీతాకార్మికులకు ఆర్థికసహాయం అందించే మెడికల్‌బోర్డు ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గీతాకార్మికులకు ఇబ్బందిగా మారిన మెడికల్‌బోర్డు రద్దు చేయాలని గీతాబంధు పథకం ప్రవేశపెట్టాలని రమేష్ గౌడ్ తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు కోమాండ్ల జయగోపాల్‌రెడ్డి, వల్లాల శ్రీహరిగౌడ్, వల్లా కర్ణాకర్‌గౌడ్, రాక రాజలింగం గౌడ్, వల్లా అంకూస్ గౌడ్, సల్ల రాజేందర్‌గౌడ్, తోటకూరి ఐలయ్యయాదవ్, వల్లాల రాజుగౌడ్, వల్లాల జనార్ధన్‌గౌడ్, వల్లాల రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఓంకార్ ఆశయాలను కొనసాగించాలి



**నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ఓంకార్ ఆశయాలను కొనసాగించాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి సొల్లేటి సీతారాములు అన్నారు. ఆదివారం ఓంకార్ 14వ వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు అసెంబ్లీ టైగర్ మాజీ ఎమ్మెల్యే, సమాజిక వేత్త ఓంకార్ అన్నారు. ఆయన చనిపోయి 14 సంవత్సరాలు అయినా వారి యొక్క ఆశయాలు చాలా గొప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లి సాహెబ్ యాదిగిరి, కట్టయ్య, రాములు, యాకయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



మండలంలోని శంకరంతండా గ్రామంలో మృతుడి కుటుంబానికి స్థానిక టిఆర్ఎస్ మండల నాయకులు భూక్య లింగం నాయక్ అండగా నిలిచారు. ఆదివారం ఉదయం గుగులోతు బిచ్యా అనే వృద్దుడు అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు టిఆర్ఎస్ మండల నాయకుడు తండాకు చేరుకొని బిచ్యా మృతిపట్ల విచారం వ్యక్తం చేసి తనవంతు సహాయంగా రూ.6వేలు అందించి మనోధైర్యం కల్పించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు బాను, మోహన్, భద్రు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌పై ఇండియా గెలుపుతో సంబరాలు



**నల్లబెల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా ఆదివారంచీరకాలపు అభ్యర్థి పాకిస్థాన్‌పై భారత్ విజయదిందూబి మోగించడంతో మండలకేంద్రంలోనియువత సంబరాలుఅంబరాన్నిఅంటాయి.టీ20 క్రికెట్ మ్యాచ్‌లోపాకిస్థాన్‌పైఇండియా గెలుపొందిన నిమిషాలలోనే యువత మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు బానాసంచా పేల్చి భారత్‌మాతకు జై అంటూ నినాదాలు చేశారు. యువత, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మేపా మండల అధ్యక్షుడిగా రావుల కోటి ముదిరాజ్



**నల్లబెల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన రావుల కోటి ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మేకల మోహన్‌ముదిరాజ్‌ను, ఉపాధ్యక్షులుగా ఎల్లబోయిన వినయ్, ద్యాగల కృష్ణ, కోశాధికారిగా మేకల రవీందర్, ప్రచార కార్యదర్శిగా మేకల నరేష్, న్యాయ సలహాదారుగా గుండాల విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా మోటం క్రాంతి కుమార్, గిరబోయిన ముకేష్, పెంద్యాల అమరేందర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను జిల్లా కమిటి ఉపాధ్యక్షుడు గండు చిరంజీవి ముదిరాజ్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ యువత అన్ని రంగాల్లో రానించి సమాజంలో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఇవన్నిటికి విద్య ఒక్కటే పరిష్కారమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, బోనాల రమేష్, డివిజన్ అధ్యక్షులు గోనెల బిక్షపతి, సాంబరాజు, పిట్టల రాజు, నగేష్, నరేష్, రవీందర్, రాజేష్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

**చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర(నెంబర్‌వన్ కాలనీ)లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ఆదివారం ఉదయం భూమి పూజ చేశారు. ఈ మేరకు టిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య పూర్తి సహకారంతో చేపట్టే విగ్రహ నిరా ్మణ పనులను టిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుకు కృష్ణచైతన్య ముందుకు రావడం సంతోషమన్నారు. తెలంగాణ ఏర్పాటుకు సూచిక అయినటువంటి తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. కాగా విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాత కృష్ణచైతన్యను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగిలి సదయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, బోడ మురళీనాయక్, ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్మెట్ట యాదగిరి, ఆకులపల్లి ఉప్పయ్య, యూత్ గ్రామ అధ్యక్షుడు పైస సారంగం, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు మందుల సాగన్, నవీన్, అనిల్, అశోక్, సంపత్ పాల్గొన్నారు.

## పోటీలతో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి

**నెక్కొండ, ప్రభాతవార్త**



విద్యార్థుల ప్రతిభ వెలికి తీయడానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు అని నెక్కొండ మండల మొదటి వార్డు సభ్యులు ఈదునూరి మాలతి అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నెక్కొండ మండల స్థాయి కబడ్డీ పోటీలను నెక్కొండ మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించడం జరిగింది. నెక్కొండ మండల కార్యదర్శి నితిన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నెక్కొండ మండల మొదటి వార్డు సభ్యులు ఈదునూరి మాలతి పాల్గొనగా,, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈదునూరు వెంకన్న, ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్ హాజరయ్యారు. కాగా వ్యవసాయక కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈదునూరి వెంకన్న తదితరులు ప్రసంగించారు.

# నగర ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

## -మేయర్ గుండు సుధారాణి

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగర ప్రజలందరికీ నగర మేయర్ గుండు సుధారాణి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయకేతనంగా, అవనికంతా ఆనంద విజయోత్సాహంగా అజ్ఞానపు చీకట్లను తొలగించి విజ్ఞాన దీపాలను వెలిగించే తేజోత్సవంగా జరుపుకునే పండగ దీపావళి అని, ఈ దీపావళి ప్రజల జీవితాల్లో మరింత సుఖ, సంతోషాలను వెదజల్లి వెలుగుల ఇవ్వాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్



నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుండడంతో ప్రజల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని, అందరి ముఖాల్లో సంతోషం వెల్లివిరుస్తోందని మేయర్ అన్నారు. ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని మేయర్ సూచించారు.

వరంగల్ వార్త

# బైక్ ర్యాలీకి కార్మికులు కదిలి రావాలి

మామునూర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న ఆదేశాల మేరకు ఈ నెల 31న తలపెట్టిన బైక్ ర్యాలీలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని బిఎస్ఆర్ కెపిస్ హన్మకొండ జిల్లా కార్మిక నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అలాగే బైక్ ర్యాలీ అనంతరం బిఎస్ఆర్కెపిస్ జిల్లా కార్మిక సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్కు వినతిపత్రం అందివ్వాలని అంకమ్మరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ నరేందర్, కనకం రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పోస్ట్ కార్డు

## -చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలని ఎమ్మెల్యే ఉత్తరం

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని ఎత్తివేయాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపులో భాగంగా ప్రధాని మోదీకి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పోస్ట్ కార్డు ద్వారా తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు చేయూతనిస్తూ చేనేత రంగాన్ని అభివృద్ధి చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం నేతన్నల బ్రతుకులతో చెలగాటం ఆడుతుందని, తక్షణమే మోదీ ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై వేసిన జీఎస్టీని ఎత్తివేయాలని ఆయన ఉత్తరంలో పేర్కొన్నారు.

# ఎస్సీల వర్గీకరణ ద్వారానే మాదిగల అభివృద్ధి

## -ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలి

## -హన్మకొండ కన్వీనర్ ఎమ్మార్పిఎస్ గద్దల సుకుమార్ మాదిగ

ధర్మసాగర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త



ఎస్సీల వర్గీకరణ ద్వారానే మాదిగలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ వాటా దక్కుతుందని ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మండల కన్వీనర్ బొడ్డు శాంతి సాగర్ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 28 సంవత్సరాలుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటం అంతిమ దశకు చేరుకుందని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల వర్గీకరణ పోరాటం అంతిమ దశకు చేరుకుందని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లు సాధించే దిశగా మాదిగలు పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఒకప్పుడు మాదిగ అని చెప్పుకోలేని పరిస్థితిలోనుంచి నేను మాదిగ అని చెప్పుకునేలా ఆత్మగౌరవం తెచ్చింది మందకృష్ణ మాదిగ అని ఆయన గుర్తు చేశారు. ఎస్సీలలో వర్గీకరణ లేనంత కాలం మాదిగలు అభివృద్ధి చెందలేరన్నారు. ఎస్సీలలో వర్గీకరణ బిల్లు సాధించే దిశగా ముందుకెళ్లాలన్నారు. మండల కో కన్వీనర్ కొట్టె కళ్యాణ్ మాదిగ నాయకులు కార్యకర్తలు కొట్టె శివ మాదిగ, చిలుక భరత్ మాదిగ, బొడ్డు ప్రమోద్ మాదిగ, పుట్ట ప్రణయ్మాదిగ, చిట్యాల దయాకర్ మాదిగ, పోలుమారి జార్జి మాదిగ, వస్కుల శ్రీకాంత్ మాదిగ, కనకం శేఖర్ మాదిగ, వివేక్, కరియప్ప, సతీష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు

## -రక్తదానం చేసిన కొండా అభిమానులు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం పేద ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడిగా, తనను నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు. ఆదివారం ఆయన జన్మదినం సందర్భంగా పోచమ్మమైదాన్ జంక్షన్లో కొండా దంపతుల వీరాభిమాని సయ్యద్ వసీం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయన ఆధ్వర్యంలో జన్మదినవేడుకలు కొండా అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా సయ్యద్ వసీం కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకల్లో భాగంగా తెలంగాణ బ్లడ్ బ్యాంక్లో కొండా వీరాభిమానులు అయిన సయ్యద్ వసీం, ఎండీ నదీమ్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్, తదితరులు రక్తదానం చేసిన అనంతరం రాంనగర్లోని కొండా దంపతుల నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు, పీసీసీ మెంబర్ నల్గొండ రమేష్, శివకుమార్, చిప్ప వెంకటేశ్వర్లు, నాయకులు, ఫరాజ్, యాకూబ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎంలో మరోసారి పాము కలకలం

ప్రభాతవార్త, ఎంజీఎం



వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో గత వారం బాత్రూముల్లోకి పాము చొరబడిన సంఘటన మరువక ముందే మరోమారు ఎంజీఎం మేల్ సర్జికల్ వార్డులోకి తాచు పాము చొరబడింది. వార్డులో పామును చూసిన రోగులు, రోగుల బంధువులు, ఆస్పత్రి సిబ్బంది భయాందోళనకు గురై బయటకు పరుగుల తీశారు. అవార్డులోని కొంతమంది రోగులు బంధువులు పామును కొట్టి చంపగా ఆస్పత్రిలోని రోగులు, ఆస్పత్రి సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. గత కొన్ని రోజులుగా వరంగల్ ఎంజీఎంలో ఎలుకలు పాములు రావడంతో రోగులు వారి బంధువులు ఆస్పత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని నెలల క్రితం జరిగిన ఎలుక కొరికి రక్తస్రావం జరిగి ఓ రోగి మృతి చెందిన సంఘటన మరువక ముందే ఇలా పాము రావడంతో ఆస్పత్రి మేనేజ్మెంట్, శానిటేషన్ పై సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.



# భరోసాగా నిలిచిన శ్రీరామ్ ఫైనాన్స్

నడికూడ,ప్రభాతవార్త:



శ్రీరామ్ ఫైనాన్స్ కస్టమర్లకు భరోసాగా నిలిచింది.పరకాల బ్రాంచ్లో బంగారంపై లోన్ తీసుకున్న కస్టమర్ మృతి చెందగా కస్టమర్కు భీమా వర్తింపజేసి నామినీకి ఆ యొక్క బంగారు ఆభరణాన్ని అందజేశారు. శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన తుడుం తిరుపతి పరకాల శ్రీరామ్ ఫైనాన్స్లో బంగారం తాకట్టు పెట్టి 30 వేల లోన్ తీసుకున్నాడు. ఆకస్మాత్తుగా అతను మరణించడంతో భీమా వర్తింప జేసి 80 వేల విలువ గల బంగారాన్ని బ్రాంచ్ మేనేజర్ యుగంధర్ స్వామి, గోల్డ్ లోన్ ప్రాడక్ట్ హెడ్ నరిగె శరత్,అకౌంటెంట్ అనిల్ చేతుల మీదుగా ఋణగ్రహీత తిరుపతి భార్య తుడుం సంధ్యకు శనివారం పరకాల బ్రాంచ్లో అందజేశారు.శ్రీరామ్ ఫైనాన్స్ కస్టమర్లకు రక్షణగా నిలుస్తుందని అతడి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసినట్టు తెలిపారు

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ఆక్టివ్ మెంబర్గా సాగంటి మంజుల

## టి.పి.పి.ఎస్ అధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

వరంగల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉమెన్ ప్రొటెక్షన్ విభాగంలో స్టేట్ ఆక్టివ్ మెంబర్గా హన్మకొండ గోపాలపురం కు చెందిన సాగంటి మంజుల నియామకం అయ్యింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం తెలంగాణ ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హన్మకొండ ప్రాంతీయ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఒలింపిక్ అసోసియేషన్ ఈ.సి మెంబర్ కల్పన, షమీమ్, రత్నాకర్, దిలీప్, వంగూరి లత, చిలుకల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డుకు రంగయ్యపల్లి సర్పంచ్ ఎంపిక

భీమదేవరపల్లి అక్టోబర్ 23, ప్రభాతవార్త:



జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు రంగయ్యపల్లి సర్పంచ్ ఎంపిక య్యారు. ప్రతి సంవత్సరం ఢిల్లీలో ఇచ్చే జాతీయ బహుజన సాహితీ అకాడమీ వివిధ విభాగాల్లో భాగంగా గ్రామాల అభివృద్ధి కోసం సేవ చేసినందుకు ఆల్ ఇండియా లోని 26 రాష్ట్రాల నుండి 2000 మంది డెలిగేట్స్ పాల్గొంటారని బహుజన సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ చేతుల మీదుగా నవంబర్ 13న జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు రంగయ్యపల్లి సర్పంచ్ యామ వెంకటరాము స్వీకరిస్తారని బహు జన సాహిత్య అకాడమీ రాష్ట్రకమిటీ సభ్యులు ముక్కెర సంపత్ తెలిపారు.




## ఘనంగా ధన్వంతరి భగవాన్ జయంతి వేడుకలు

*జనగామ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*
జనగామ జిల్లాకేంద్రంలో నాయీబ్రాహ్మణసంఘం కేంద్ర కార్యాలయంలో నాయిబ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి భగవాన్ జయంతి కార్యక్రమం



సందర్భంగా ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధన్వంతరి భగవాన్ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం నాయిబ్రాహ్మణులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా నాయిబ్రాహ్మణుల సమక్షంలో ధన్వంతరి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిల్లెల్ల గణేష్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, జనగామ మండల నాయకులు యాదగిరి, భాస్కర్, ఎల్లయ్య, శరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మారజోడు

*రఘునాథపల్లి, అక్టోబరు 23, ప్రభాతవార్త:*
రఘునాథపల్లి మండలంలోని కోడూరు తెరాస గ్రామపార్టీ అధ్యక్షుడు గొరిగె అంజయ్య తల్లి మృతిచెందగా ఆమె పార్థీవ దేహానికి ఆదివారం జిల్లా రైతుబంధు సమితి సభ్యులు, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియచేశారు. అదేవిధంగా నిడిగొండ గ్రామానికిచెందిన తూడి యాదగిరి కుమార్తె తూడి సుప్రియ మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారివెంట బిర్రు నర్సింహులు, బిర్రు అనిల్, కొమ్మారెడ్డి రాజిరెడ్డి, బాలనర్సు, మారపాక యాదగిరి, తూడిసమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- కార్మికులకు ప్రకటించిన మోటార్‌సైకిల్ ఇవ్వాలి**

**- బీఎన్‌కెఎస్ రాష్ట్ర కార్యదర్శి కోటంరాజు**

*జనగామ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*
జనగామ పట్టణంలోని టీడీపీ ఫంక్షన్‌హాల్‌లో జనగామ జిల్లా రెండవ మహాసభ జరిగింది. ఈసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ భవన నిర్మాణ కార్మికుల ప్రతీ కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఇచ్చిన హామీ మేరకు బైక్‌లను పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. ఆదివారం జనగామ పట్టణకేంద్రంలోని టీడీపీ ఫంక్షన్‌హాల్‌లో భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా రెండవ మహాసభ జరిగింది. ఈసభకు భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కోటంరాజు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇండ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని, సొంత స్థలం ఉంటే కార్మికులందరికి రూ.5లక్షలు ఇంటి ఖర్చులకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అలాగే 50సంవత్సరాలు నిండిన కార్మికుల సంక్షేమ బోరునుంచి రూ.5వేలు నెలనెలా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లానాయకులు సుంచు విజేందర్, కార్మికసంఘం కార్యదర్శి తాండ్ర ఆనందం, గంగరబోయిన మల్లేశ్‌రాజ్, ఆమరాజు బాబు, యాతంసమ్మయ్య, తుర్కపల్లి మల్లేశం, అన్నబోయిన రాజు, రాగల అంజయ్య, మంద సంపత్, పుష్ప, అంజమ్మ, కళ్లెపు కుమార్, నల్లయాగయ్య, తాళ్లపల్లి సైదులు, మంద నరసింహ, మాసారం భిక్షపతి, కొమ్ము మధు, గుర్రం రాజు, ఉత్తపు ఐలయ్య, ఉప్పోజు వెంకటేశ్వర్లు, కందుల సంజీవ, చెరుపెల్లి బాబు, మునిగి అనిల్, ఎడ్లభిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## టీఆర్ఎస్‌పార్టీలో చేరిన యూత్ నాయకులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*
జనగామ జిల్లాలోని టీఆర్ఎస్‌పార్టీ జిల్లా కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన యూత్‌నాయకులు, కార్యకర్తలు వందమంది జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరుతున్నామని వారు తెలిపారు. అనంతరం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా టీఆర్ఎస్‌పార్టీలో చేరిన వారికి తగు గౌరవం, గుర్తింపు ఉంటుందన్నారు. టీఆర్ఎస్‌పార్టీ మాత్రమే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని, బీమా సదుపాయం కల్పిస్తుందన్నారు. తాను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్టీలో చేరిన వారిలో శశికుమార్, చంటి, ప్రశాంత్, దిలీప్, సతీష్, ఈశ్వర్, రాకేష్, సుభాష్, భిక్షపతి, గణేష్, అభి, వార్దన్, సునీల్, సుమన్, శ్రీధర్, ప్రసాద్, శంకర్, విజయ్, హరీష్, మధు, అజయ్, సాయికిరణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, జనగామ మండలపార్టీ అధ్యక్షులు యాదగిరిగౌడ్, టీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ ప్రణీత్‌రెడ్డి, పార్టీ సీనియర్‌నాయకులు నామాల బుచ్చయ్య, బండ యాదగిరిరెడ్డి, పసుల ఏబేల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ బిల్లుల వసూళ్లు వేగవంతం చేయండి

**- ఏడీఈ సత్యనారాయణ**

*జఫర్‌గడ్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*
మండలంలో విద్యుత్ వినియోగపు బిల్లుల వసూళ్లు వేగవంతం చేయాలని ఘన్‌పూర్ సబ్‌డివిజన్ ఏడీఈ గడ్డం సత్యనారాయణ ఆదేశించారు. సబ్‌డివిజన్ పరిధిలోని జఫర్‌గడ్ మండలంలో మొత్తం విద్యుత్ బకాయిలు ఒక కోటి 18లక్షలు రావాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం అక్టోబర్ నెల నిర్దేశిత లక్ష్యం 41లక్షల 73వేలు వసూళ్లు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 12లక్షల 91వేలు 31శాతం మాత్రమే వసూళ్లు జరిగాయన్నారు. ఇంకా ఈనెల లక్ష్యం 28లక్షల 82వేలు వసూళ్లు చేయాల్సి ఉందని, విద్యుత్ సిబ్బంది కేటాయించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేయాలని కోరారు. వినియోగదారులు కూడా విద్యుత్‌సరఫరా వాడకం చార్జీలు బకాయిలు బాధ్యతతో చెల్లించి విద్యుత్‌సిబ్బందికి సహకరించాలని కోరారు. 101యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే నిరుపేద ఎస్సీ, ఎస్టీవర్గాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమతమ కుల ధ్రువీకరణ పత్రాలను సంబంధిత ఏఈ కార్యాలయంలో అందించి ప్రభుత్వం అందించే రాయితీలను పొందాలన్నారు.



## తెలంగాణ రైతుసంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**- అధ్యక్షునిగా రాపర్తి సోమయ్య, కార్యదర్శిగా భూక్యచందునాయక్**

*జనగామ,అక్టోబరు 23, ప్రభాతవార్త:*
తెలంగాణ రైతుసంఘం జనగామ జిల్లా రెండవ మహాసభ జిల్లా కేంద్రంలోని పంతుల బాలయ్యనగర్ (పూసలభవన్)లో నిర్వహించారు. తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మోకు కనకారెడ్డి, మూడ్ శోభన్ సమక్షంలో నూతనంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రాపర్తి సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య చందునాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏడుగురితో జిల్లా కార్యదర్శి వర్గం, 25మందితో జిల్లా కమిటీని ఎనున్నకోవడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళనలు, పోరాటాలు పెద్దఎత్తున చేయడానికి తీర్మాణాలు చేయడం జరిగిందని వారు తెలిపారు.





## క్రికెట్‌లో పాకిస్తాన్‌పై భారత్ గెలుపుపై సంబరాలు

*జనగామ కల్చరల్,అక్టోబరు 23, ప్రభాతవార్త:*
టి20 క్రికెట్ మ్యాచ్‌లో విరోచిత బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌పై భారత్ గెలుపొందడంపట్ల జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం యువకులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా యువకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మంతెనమణి, కిరణ్‌కుమార్, చుంచు శ్రీకాంత్, వీరేందర్, రాజు, వినయ్, శివ, దీక్షిత్, మోనేష్; ప్రసాద్, సాయి, రాకేష్, కార్తిక్, రాజు, కౌశిక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఆదివారం కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య లబ్దిదారులకు పంపిణీ చేశారు. దామెరకుంటకు చెందిన మొగిలి ఆశాలు రూ.35,500, శంకరాంపల్లికి చెందిన దాసెట్టి తిరుపతి రూ.26,500, దేవరాంపల్లికి చెందిన గంధం భీమయ్య రూ.12,500, కొత్తపల్లికి చెందిన బొల్లి దుర్గయ్య రూ.15,000, ధన్‌వాడకు చెందిన నిమ్మల రమేష్ రూ.40,000, పర్కిపల్లెకు చెందిన జిమిడి రమేష్ రూ.9,000, ఇప్పలపల్లికి చెందిన ఆత్మకూరి ఓదమ్మ రూ.6,000, గంగారంకు



చెందిన పోటు సుజాత రూ.13,500, మేడిపల్లికి చెందిన చింతల వినోద రూ.12,000 మంజూరైన చెక్కులను పంపిణీ చేసినట్లు ఎంపిపి సమ్మయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపితో పాటు కాటారం, ధన్వాడ ఎంపిటీసీలు జాడీ మహేశ్వరి-రమేష్, బోడ మమత-నరేష్, శంకరాంపల్లి అంగజాల అశోక్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, ధన్వాడ మాజీ ఎంపిటీసీ కుమ్మరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## లేబర్ ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నపం

**జిల్లా అధ్యక్షులు ఎండి సాధిక్**



మామునార్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాల నిధులు విడుదల చేయాలని కోరుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండి సాధిన్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రమ, శక్తి అవార్డు గ్రహీత బస్కే ధశరథం మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో కార్మికులకు రావలసిన ఇన్సూరెన్సులు సకాలంలో అందడం లేదని, ఈ విషయంపై లేబర్ కమిషనర్ కు విన్నవించుకున్నా అదికారులు చేసేది ఏమి లేదని చెప్పడం జరుగుతుంది. హన్మకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన డీసీఎల్ గతంలో బదిలీ అయ్యారు. ప్రస్తుతం డీసీఎల్ స్థానంలో అధికారి నియమించలేదని ఆరు నెలలుగా పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసి కోరడం జరిగిదని అన్నారు. కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించి కార్మికులకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి, తక్షణమే డిసిఎల్‌ని నియమించి కార్యికుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల కోసం నిధులు విడుదల చేయండి

**-కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కార్మిక సంఘం నాయకులు**

ధర్మసాగర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త



భవన నిర్మాణ రంగాల కార్మికులకు రావాల్సిన సంక్షేమ నిధులు విడుదల చేయాలని కోరుతూ, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండీ సాధిక్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథం, రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్‌లు మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో కార్మికులకు రావాల్సిన ఇన్సూరెన్స్‌లు సకాలంలో అందడం లేదని ఇట్టి విషయంపై పలుమార్లు లేబర్ కమీషనర్‌కు విన్నవించుకున్న వారు చేసేది ఏమి లేదని చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హన్మకొండ వరంగల్ జిల్లాలకు డీసీఎల్ లేరని, గతంలో బదిలీ అయ్యారని ప్రస్తుతం డీసీఎల్ స్థానంలో అధికారిని నియమించలేదని వెంటనే నియమించాలని కోరారు. ఈ సందర్భంగా ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులోని వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేసి, కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించి కార్మికులకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి, తక్షణమే డీసీఎల్‌ని నియమించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాటికాయల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ

ఎల్కతుర్తి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన కర్రే మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి ఉద్యమ సంఘం విద్యారంగ సమస్యల పోరాటానికి పరిమితం కాకుండా సేవా, సహాయం చేసే బాధ్యత మాపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుట్కూరి ప్రణీత్ గౌడ్ ఏఎస్‌ఎఫ్ఐ మండల నాయకులు జి. అఖిల్, ఎం. రాజు గౌడ్, కే. చందు, కే. మనోజ్ కుమార్, యు. వినయ్ చారి, సి హెచ్చు సాయిచందు, బన్నీ, వారి కుటుంబ సభ్యులు కర్రె శ్రవణ్, కర్రె కిరణ్, కర్రె మహేష్ పాల్గొన్నారు.

## మునుగోడులో బీజేపి కార్యకర్తల సమావేశం

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం కార్యకర్తలతో భారతి గార్డెన్స్‌లో సమావేశంలో పాల్గొన్న బీజేపి రాష్ట్ర నాయకులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, మాజీ పార్లమెంట్ సభ్యులు జితేందర్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపి నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఆచార్య, తుల ఉమా, బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు..ఆస శంకరయ్య

మొగుళ్లపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మండలంలో పని చేస్తున్న తోటి ఉద్యోగులు, రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులతో అధికారిగా కాకుండా తోటి సోదరుడు వలె అనునిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలపై ఎప్పటికప్పుడూ స్పందిస్తూ గత ఐదు సంవత్సరాలుగా సమర్ధంగా విధులు నిర్వహించిన ఏఈ ఆస శంకరయ్య అజాత శత్రువుగా పని చేశాడని పలువురు అన్నారు. బదిలీపై వెళుతున్న శంకరయ్యకు సబ్ ఇంజనీర్ పి.హరీష్ నేతృత్వంలో తోటి విద్యుత్ ఉద్యోగులు ఆదివారం ఆత్మీయ సన్మానం చేశారు. ఈసందర్భంగా ఏఈ ప్రమోద్ మాట్లాడుతూ..రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సేవలందించి ప్రజల మధ్యలో చిరస్థానం గుర్తింపు పొందిన ఆస శంకర్ సేవలు అమోఘమని కొనియాడరు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సంజయ్, హరీష్, లైన్‌మెన్‌లు రాజేందర్, రాములు, శ్రీనివాస్, కొమురయ్య, ఆపరేటర్లు రాజు, శ్రీనివాస్, సాంభశివరావు, చారి, రమేష్, అన్‌మ్యాన్డ్ కిరణ్, నరేష్, యుగేంధర్ తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల సేవలు ఆచరణీయం

**వరంగల్ డివిజన్ పనిధిలో**

**అమరవీరులకు ఘన నివాళులు**

**అమరవీరుల సాక్షిగా పలుచోట్ల**

**జరుగుతున్న సామాజిక సేవలు**

వరండల్ క్రైం అక్టోబర్ 23 ప్రభాతవార్త :

వరంగల్ డివిజన్ పరిధిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించి వారి సేవలు కొనియాడారు. అమరవీరుల సేవల సాక్షిగా మరవీరులకు పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. డివిజన్ పరిధిలో పలుచోట్ల సామాజిక కార్యక్రమాలు నిర్వహించి వారి త్యాగానికి విలువను పెంచారు. మిల్స్ కాలని, ఇంతెజార్‌గంజ్, మాట్వాడ పోలీస్ స్టేషన్ల



పరిధిలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి చేయూత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ డివిజన్ ఏసీపీ కలకోట గిరికుమార్ మాట్లాడుతూ అమరులైన పోలీస్ కుటుంబాలకు పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పుడూ కూడా అండగా ఉంటుందని, విధి నిర్వహణలో ప్రాణాల వదిలిన వారి ప్రాణాత్యాగం వ్యర్ధ కాదని, అన్నీ ఉద్యోగాల కల్లా పోలీస్ ఉద్యోగం కుటుంబానికి, వ్యక్తిగత జీవితానికి కఠినంగా ఉంటుందని అన్నారు. 1969 భారత్ చైనా యుద్ధం సందర్భంగా యుద్ధం చివరిలో కొంత మంది అధికారులు వీరోచిత పోరాటన్ని గుర్తుగా అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించి పోలీసులు అజేయులని ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలని. ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతీ, నిజాయితీతో పనిచేయాల్సి ఉటుందని అన్నారు. అమరులు ఎల్లప్పుడు మన గుండేల్లోనే ఉంటారని, వారు మనమధ్య లేకున్నా మనం వారిని స్మరిస్తునే ఉంటామని, ఆసు వులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఎస్సైలు, ఏ ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, స్థానిక ప్రజలు యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్ తూర్పు నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిది మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినం సందర్భంగా సీకేఎం కళాశాల వద్ద సీకేఎం కొండా యువసేన అధ్యక్షుడు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ మెంబర్ నల్గొండ రమేష్ పాల్గొని కేక్ కటింగ్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చారి, దాసరి రాజేష్, మధు, చనమల్లు శ్రీను, గ్యారే అనిల్,



తరుణ్, కమల్, షారుక్ పాలకుర్తి చరణ్, జాషువా, కొండా అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన వినోద్‌కుమార్

భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బానోత్ వినోద్‌కుమార్ రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో గోల్డ్‌మెడల్ సాధించినట్లు అథ్లెటిక్ అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శులు పొక్కూరి చిన్న రాజయ్య, పూతల సమ్మయ్య తెలిపారు. 8వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు హన్మకొండలోని జవహర్‌లాల్ స్టేడియంలో నిర్వహిస్తుండగా భూపాలపల్లికి చెందిన బానోత్ వినోద్‌కుమార్ అండర్ 18 బాలుర విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో 2.02 సెకండ్లలో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారితో పాటు టీం కోచ్ నవ్య, టీం మేనేజర్ ఐశ్వర్య సీనియర్ క్రీడాకారుడు విజయ్ అభినందించారు.

## పాలాభిషేకం చేసిన విద్యార్థులు

భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



జిఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ కొరకు ఉచిత శిక్షణ తీసుకున్న విద్యార్థులు 65 శాతం క్వాలిఫై కాగా ఆదివారం సీఎం కేసిఆర్, కేటిఆర్, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి చిత్ర పటాలకు పాలాభిషకం నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో జిఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో పట్టణంలోని నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణతో పాటు భోజన వసతి కల్పించి నిష్ణాతులైన వారితో తరగతులు నిర్వహించారు. దీంతో పరీక్షలకు హాజరైన వారిలో 65 శాతం మంది క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, నాయకులు గమల్ల ప్రేమ్‌సాగర్, జయంత్, దేవేందర్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

## లక్ష బిల్వార్చన పుష్పార్చన పూజాకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



భీమదేవరపల్లి అక్టోబర్ 23, ప్రభాతవార్త :

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ దేవస్థానంలో లక్ష బీల్వార్చన పుష్పార్చన పూజకు హుస్నాబాద్ ఎమ్మెల్యే ఉడుతల సతీష్ బాబును ఆలయ పూజారులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆదివారం రోజున లక్ష బీల్వార్చన పుష్పార్చన కార్యక్రమం మాధవానంద స్వామి నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆహ్వానించి నట్లు ఆలయ కార్యనిర్వహనాధికారి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రదానార్చకులు రాజయ్య అర్చకులు వీరభద్రయ్య దేవస్థాన అభివృద్ధి కమిటి సభ్యులు మాడిశెట్టి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు పోడుభూమి హక్కుపత్రాలు ఇవ్వాలి

చుంచుపల్లి, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:



గత రెండేళ్ల నుంచి మండలంలోని ప్రశాంత్‌నగర్ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 1/1లోని 5 ఎకరాల విస్తీర్ణంలో గరిమెళ్లపాడు ఆదివాసీలు చేసుకుంటున్న భూ పోరాటం అక్కడ నివాసం ఉంటున్న ఆదివాసీలను ఐకాస కన్వీనర్ వాసం రామకృష్ణ దొర పరామర్శించారు. ప్రభుత్వ భూము లు ఇళ్ల స్థలాలు సాధనకై పోరాటం చేస్తున్నప్పటికీ ఆదివాసీలను వెళ్లగొట్టే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుందని, ప్రస్తుతం భూ సమస్య రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కోర్టులో విచారణలో ఉందని, త్వరలో ఆదివాసులకు అనుకూలంగా తీర్పు కాబోతుందని స్పష్టం చేశారు. తాటి వెంకటేశ్వర్లు, కుంజా దుర్గ, చీమల ప్రమీల, మాడి సమ్మక్క, మూతి అలివేలు పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు :ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త :



ఇల్లెందు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రేయోభిలాషులకు, స్నేహితులకు, ప్రజాప్రతినిధులకు, టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, అధికారులకు, అనధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి ఒక్క కుటుంబం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబానికి ఆ మహాలక్ష్మి దేవి కటాక్షం లభించాలని ఆశించారు.

## ఉద్యోగులకు భవనాల కేటాయింపు కోసం కౌన్సిలింగ్

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలో సింగరేణి ఉద్యోగులకు బి-టైప్ క్వార్టర్ల కేటాయింపుకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జీఎం ఎం.షాలేమురాజు ఆదేశంతో కౌన్సిలింగ్‌లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఇద్దరు ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ హాజరైన ఇద్దరికీ క్వార్టర్ ఎలాట్‌మెంట్ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. క్వార్టర్ ఎలాట్‌మెంట్ కమిటీ పూర్తి పారదర్శకంగా ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం (ఇఅండ్‌ఎం) జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్నలు పాల్గొన్నారు.

## రామవరం సీఎస్ఐ చర్చిలో కతజ్ఞతార్పణల పండుగ వేడుకలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్23 - ప్రభాతవార్త:

పట్టణంలోని రామవరం ఏరియా సీఎస్ఐ పరిశుద్ధ తోమా దేవాలయంలో కృతజ్ఞతార్పణల పండుగ వేడుకను క్రైస్తవ కుటుంబాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గడిచిన ఏడాది కాలంలో ఏసుక్రీస్తు అందించిన మేలలను స్మరించుకుంటూ వారు పండించిన పంటలు, వేతనాలు, వ్యాపారాల ద్వారా వచ్చిన ఆదాయంలో క్రైస్తవ కుటుంబాలు దశమ భాగాన్ని ప్రత్యేక కానుకగా చర్చిలో సమర్పించారు. ఈ సందర్భంగా స్త్రీల మైత్రీ కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, సండే స్కూల్ చిన్నారులు ఆలపించిన పలు గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్లు ఆకట్టుకున్నాయి. పిల్లలకు, యువకులకు, మహిళలకు నిర్వహించిన బైబిల్ క్విజ్ పోటీలు, పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతలు అందించారు. ఖమ్మం ఇందిరానగర్ సీఎస్ఐ పాస్ట్రేట్ చైర్మన్ దినకర్ క్రీస్తు సందేశాన్ని అందించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్రేట్ చైర్మన్ అశోక్ చిట్టిబాబు, పాస్టర్ సెక్రటరీ పద్మారావు, ట్రెజరర్ డీజే ప్రవీణ్‌కుమార్, చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డిపల్లిలో ఆయుర్వేద వైద్య శిబిరం

భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్షా మ్రెడి డ్డపల్లి గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను ఆదివారం నిర్వహించారు. ఆర్‌డిడి రవినాయక్, కమీషనర్ ప్రశాంతి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాఖ ఆయుష్ విభాగం ఆద్వర్యంలో ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుర్వేద పితామహుడు ధన వ్వంతరి జయంతి ఉత్సవాలలో భాగంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వైద్య




శిబిరంలో గ్రామ సర్పంచ్ ఒద్దుల విజయఅశోక్‌రెడ్డి, జిల్లా నోడల్ అధికారి కొప్పుల తనూజారాణి, సదానందం, గీత, రాజు, జగదీష్, మదు మిత, సుమలత, సునిత, సుమన్, జార్జిరెడ్డి, ఓదెలు, రాజేష్, ఆశావర్కర్లు జన్నే జమున, వసంతలు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

**- అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త :*

రైతు ఎండనక, వాననక లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పూనం ప్రభాకర్ అధ్ యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటలు అందులో ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి, ఇతర ఆహార వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వం హెచ్చరించారు. భారీ వర్షాలు, అల్ప పీడనంతో కురుస్తున్న వర్షాల కారణంగా పంటన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని, రైతు, ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్కూరి జగ్గన్న, ముంజంపల్లి వీరన్న, ఉమ్మగాని సత్యం, ఆవుల కట్టయ్య, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలి

**- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగూరి రాములు**

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వచ్చే నెల 8,9 తేదీలలో జరిగే బిల్డింగ్ వర్కర్స్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగూరి రాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి రాజీ లేని పోరాటాలు సిఐటియు చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లను తేవడం వలన వెల్ఫేర్ బోర్డుకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీశైలం, కోటేశ్వరరావు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, దుర్గారావు, సర్వన్, యాకయ్య, లాలు, రాము, వెంకన్న, పాల్గొన్నారు.



## అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలి

*మహబూబాబాద్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త:*

ప్రభుత్వాలు అటవీ చట్టానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె. బాబన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ గూడెంలో ఈ నెల 29న పాకాల కొత్తగూడెంలో జరిగే సంఘ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియమాలు ఆదివాసి గ్రామాలలో ఆదివాసుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు బొల్లి లక్ష్మయ్య, బుర్రా దేవేందర్, సోలం నారా యణ, యాకయ్య, ప్రభు, రవి, నారాయణ, తాజ్, పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త:*

చిన్నతనంలో కలిసి చదువుకొని, వివిధ హోదాలలో ఉన్న కొంతమంది బాల్యమిత్రులు ఆదివారం మండలంలోని జంగిలిగొండ గ్రామానికి చెందిన వారి బాల్య మిత్రుడు ఎస్‌కె. జాని ఆరోగ్య పరిస్థితి బాగోలేక కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న క్రమంలో 1988-89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి కలిసి చదువుకున్న మిత్రులు జాని కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాకుల రవీందర్, సురుగు వెంక న్న, పైండ్ల వీరన్న, వెన్నం వెంకన్న, జంగాల సదాశివుడు, పాల్గొన్నారు.



## వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త:*

ప్రతి ఒక్క వినియోగదారుడు సెంట్రల్ కన్సూమర్ ఫోరం అథారిటీ చట్టం 2019 ప్రకారం వారి హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మంగళంపల్లి హుస్సేన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు జాతీయ మానవ హక్కుల న్యాయసేవా సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆలిండియా ప్రజలు ఎవర్ పార్టీ అధ్యక్షులు బట్టు శ్రీనివాస్‌తో కలిసి మంగళంపల్లి హుస్సేన్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈ నెల 30న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇల్లందులో జరగబోవు రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సుకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని కమిటీ సభ్యులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ప్రసాద్, బద్దె వీరభద్రం, అజ్మీర్, సురేష్, బాలు నాయక్, అశోక్, దిలీప్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఏఐటియుసి మండల కార్యదర్శిగా జనార్ధన్ ఎన్నిక

*గార్ల, అక్టోబర్23 (ప్రభాతవార్త:*

ఏఐటియుసి మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పచ్చిపాల నాగయ్య, దూపాటి జనార్ధన్,లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం మండల కమిటీ తెలిపింది. ఆదివారం మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో మండల రెండవ మహాసభ నిర్వహించగా జిల్లావర్కింగ్ ప్రసిడెంట్ రేషపల్లి నవీన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సిద్దంగా ఉండాలని కోరారు. ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారంలో అలుపెరగని పోరాటాలు సాగిస్తుందన్నారు. నూతన కమిటీలో అధ్యక్ష, కార్యదర్శులతో పాటు 16మందితో కమిటీని ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాలవెంకన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రావణ్, నాయకులు వెంకన్న, పుల్లయ్య, రాములు, బాలమ్మ, వెంకటేష్, శంకర్, వేణు, పవన్, శ్రీనివాస్, రమేష్, తదితరులున్నారు.



## ప్రత్యేక జాగ్రత్తలు వహించి బాణాసంచా పేల్చాలి

*గార్ల, అక్టోబర్23 (ప్రభాతవార్త:*

దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు, పిల్లలు బాణాసంచా కాల్చడానికి ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని ఎస్సై బాణోత్ వెంకన్న సూచించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు టపాసులు అమ్ముకుంపట్ల నిబంధనలు పాటించాలని, ఎటువంటి అపాయం జరగకుండా షాపువద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, దుకాణ యజమానికి సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.



## పదవీ విరమణ పొందిన సైనికునికి ఘన సన్మానం

*రఘునాథపల్లి,అక్టోబరు 23, (ప్రభాతవార్త:*

భారత సైన్యంలో 17సంవత్సరాలు దేశానికి విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన కన్న ఆంజనేయులుకు వారి స్వగ్రామం అయిన రఘునాథపల్లి మండలంలోని బానాజీపేట గ్రామంలోఘనంగా సన్మానించారు. ఆదివారం కన్న ఆంజనేయులుతో కలిసి చదువుకున్న భానాజీపేట పాఠశాల విద్యార్థులు అభినందన సభ ఏర్పాటుచేసి సన్మానించారు. పదవీ విరమణ అనంతరం జీవితంలో మీ ఉన్నత విద్యాప్రతిభకు తగిన ఉద్యోగంలో చేరి సమాజసేవపట్ల ఆసక్తిచూపిస్తు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో తోటి స్నేహితులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుండి ప్రారంభం కానున్న కార్తిక మాసోత్సవాలు

## -ఉత్సవాలకు ముస్తాబైన శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి
## -భక్తుల కొంగు బంగారంగా పేరొందిన బ్రహ్మసూత్రం గల శివాలయం
## -అక్టోబర్25 నుండి నవంబర్22 వరకు కార్తిక మాస ఉత్సవాలు

*గార్ల, అక్టోబర్23 ప్రభాతవార్త:*

గార్లమండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ భవానిసమేత రామలింగేశ్వరస్వామి కొలువైన శివాలయంలో కార్తికమాసం ఉత్సవాలలో ఆలయం అంతా భక్తులతో సందడిగా శివనామస్మరణాలతో మారుమ్రోగుతుంది. ఈనెల 25నుండి నవంబర్22 వరకు కార్తిక మాసోత్సవాలు ఆలయంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు, కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్7న సోమవారం రాత్రి 7గంటలకు ఆలయంలో అంగర ంగ వైభవంగా జరిగే శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయాన్ని రంగు రంగులతో సర్వంగా సుందరంగా తీర్చిదిద్ది, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వంశపారంపర్య అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ తెలిపారు. కార్తికపౌర్ణమి సందర్భంగా వేకువజామున 4గంటల నుండియే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగుతాయి. సాయంత్రం 7గంటలకు శ్రీభవానిసమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుట ప్రతి యేటాలాగే ఆనవాయితీగా వస్తున్నది. ప్రతి సంవత్సరం దీపావళి వెళ్ళిన మరుసటిరోజు నుంచి అతి పవిత్ర కార్తికమాస ం ప్రారంభం అవుతుంది. శివునికి ప్రీతిపాత్రమైన మాసం కార్తికమాసమేనని వేదపండితులు చెపుతుంటారు. ఈకార్తికమాసమంతా భక్తులు హరహరమహాదేవ శంభోశంకర అంటు శివనామాన్ని జపిస్తు శివాలయాలలో పూజలు నిర్వహిస్తారు. హరిహరాదులకు ప్రీతిపాత్రవంతమైన మాసంలో భక్తజన కోటి యావత్తు భక్తిశ్రద్ధలతో కఠిన నిష్ఠతో చేసే నోములు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఈకార్తికమాసంలో శివభక్తులు మడి కట్టుకుని శివాలయాలలో పూజలు చేస్తు ఒక్కప్రొద్దులు ఉంటు కూరగాయలతోనే భోజనాలు చేస్తారు. స్థానికంగా భవానిసమేత రామలింగేశ్వరస్వామి బ్రహ్మసూత్రం గల శివాలయంగాను, మహిమగల స్వామిగా భక్తులకొంగు బంగారంగా ఎంతో పెరొందిన ఆలయంగా చెప్పుకుంటారు.

**కార్తికమాస పూజా కార్యక్రమాలు:**

ఈనెల 25న మంగళవారం సాయంత్రం 6గంటలకు ఆకాశ దీపారాధన ప్రారంభం. 26న బుధవారం గణపతి పూజలతో కార్తికమాసం ప్రారంభం, గణపతికి పంచామృతాలు( పాలు,పెరుగు, తేనే, చక్కెర, నెయ్యి)లతో అభిషేకం నిర్వహించబడును. భక్తుల పేర్లతో గోత్రనామార్చన, 28న శుక్రవార ం ఆలయంలో అమ్మవారికిమూలవిరాట్‌కి పంచామృతాలతో అభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో పుష్పార్చన నిర్వహించబడును. 29న శనివారం నాగులచవితి సందర్భంగా మహదేవుడికి పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించబడును, 30న ఆదివారం పంచమి, షష్ఠి శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, తదుపరి శ్రీసుభ్రహ్మణేశ్వరస్వామికి గ్రహదోష, కుజదోష నివారణ కోసం నువ్వులనూనేతో తైలాభిషేకం, 31న సోమవారం సప్తమి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించబడును. నవంబర్1న శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలోని శ్రీసుబ్రహ్మణేశ్వర స్వామివారికి గ్రహదోష, కుజదోష నివారణ అభిషేకం నిర్వహించబడును. 04న గంగాజలంతో స్వామివారి కి అమ్మవారలకి, అన్ని దేవతామూర్తులకు భక్తులచే జలాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం. 07న సోమవారం కార్తిక పౌర్ణమిని పురష్కరించుకొని తెల్లవారు జామున 4గంటల నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, రాత్రి 7గంటలకు శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి (ఉత్సవవిగ్రహాలు)కి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించబడును. 8న ఉదయం స్వామివారికి అభజషేకాలు నిర్వహించి, తదుపరి చంద్రగ్రహణం కారణంగా ఆలయం పూసివేయబడును. 9న ఆలయంలోని అన్నివిగ్రహాలను శుద్ధిచేసి ఆలయ సంప్రోక్ష నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. 12న శనివారం శనిదోష నివారణార్థం స్వామివారికి నువ్వులనూనేతో తైలాభిషేకం. 14న సోమవారం రామలింగేశ్వర స్వామివారికి కాలభైరవుడికి సకలదోష నివారణార్థం విభూతితో అభిషేకం. 15న శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయంలో శ్రీసుబ్రహ్మణేశ్వర స్వామివారికి గ్రహదోష, కుజదోష నివారణార్థం అభజషేకం నిర్వహించబడును. 18నన శుక్రవారం దశమి శ్రీభవానిసమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సాయంత్రం 5గంటల నుండి కార్తీకదీపోత్సవం జరుగును. 19న శ్రీభవానిసమేత రామలింగేశ్వర స్వామివారికి (చక్కెరతో) అఘోర పుష్పాభిషేకం. 20న ఆదివారం 108 బిందెలతో స్వామివారికి, అమ్మవారికి అన్నిదేవతా మూర్తులకు భక్తులచే జలాఅభిషేకాలు నిర్వహించబడును. 21న సోమవారం త్రయోదశి శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయంలో కార్తీకదీపోత్సవం నిర్వహించబడును. 22న ఉదయం స్వామివారికి అభజషేకాలు, 11గంటలకుఅన్నాభజషేకం, సాయంత్రం 6గంటలకు మహిళలచే అమ్మవారికి వడిబియ్యం కార్యక్రమం నిర్వహించబడును. కార్తికమాసంలో ఉదయంవేళలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి (శివలింగం)పై సూర్యభగవానుని సూర్య కిరణాలు పడటం విశేషం. ఈమాసంలో ప్రతి సోమవారాలలో స్వామివారికి పంచామృతంతో ఘనంగా అభిషేకాలు జరుపబడునని, భక్తులు అభిషేకాలు, అర్చనలు, కళ్యాణ మహోత్సవాలలో పాల్గొని శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కృపకు ప్రాప్తులు కాగలరని అర్చకులు కోరారు.








## చంద్రుగూడెంలో నేడు నరకాసురవధ

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

దీపావళి పర్వదిన వేడుకలను గూడూరు పట్టణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు లోకకంఠకుడైన అసురుడు నరకాసురుడిని వధించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతియేటా ఆశ్వియుజ బహుళ అమావాస్య నాడు దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవడం ఆ కాలం నుండి వస్తున్న సాంప్రదాయం. కాగా ఈసారి ఈనెల 25న మంగళవారం రోజు అమావాస్య తిథి ఉండగా ఆరోజు సూర్యగ్రహణం ఉన్న నేపథ్యంలో పండుగను మంగళవారం రోజే నిర్వహించుకోవాలని పంచాంగకర్తలు, పురోహితులు సూచించిన విశయం తెలిసిందే. ఈ క్రమంలో ఈనెల 24న దీపావళి పండుగను జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. కాగా దీపావళి పర్వదినం పురస్కరించుకొని గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాలలో నరకాసురవధ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితిగా వస్తున్నది. ఇందులో భాగంగా పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ముత్యాలమ్మగుడి వద్ద ఈ వేడుకను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడి గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నరకాసురుడి భారీ కటౌట్‌ను తయారు చేసిన యువకులు ఈనెల 24 రాత్రి నరకాసురవధ కార్యక్రమం నిర్వహించనున్నారు.






## మృతుని కుటుంబానికి పరామర్శ

*గంగారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన ధనసరి ఉపేందర్ ఇటీవల



మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ నాయకులు పరామర్శించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఉపేందర్ కొద్ది రోజుల క్రితం మృతిచెందాడు. కాగా ఆదివారం జంగాలపల్లిలోని వారి ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయమందించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, జెడ్పీటీసి ఈసం రమసురేష్, వైస్ఎంపిపి ముడిగ వీరభధ్రపోతయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లుతో పాటు ఆ పార్టీ నాయకులు రాదారపు కొమురయ్య, పెనక పురుషోత్తం, సర్పంచ్‌లు వెంకటలక్ష్మిమహేందర్, ఈసం సమ్మయ్య, చింత బక్కయ్య, ఉపసర్పంచ్ సారయ్య, బాలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి ఘనస్వాగతం తెలుపుతున్న మండల నాయకులు

*కొత్తగూడ అక్టోబర్ 23 ప్రభాతవార్త*



రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర పాదయాత్ర తెలంగాణ రాష్టంలో అడుగుపెడుతున్న సంధర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో ములుగు ఎమ్మెల్యే,జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి సీతక్క అధ్యక్షతన భారత్ జోడో యాత్ర వాలు పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొనాలని,తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అందుకు ప్రతి ఒక్కరు ఈ జోడో యాత్రకు స్వాగతంపలుకుతు పాల్గోనాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలు తీరుతాయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చల్లా నారాయణరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరబోయిన మొగళి,వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య,జిల్లా నాయకులు లావణ్యావెంకన్న,మండల ప్రధానకార్యదర్శి బిట్ల శ్రీనివాస్,కోఆప్షన్ మెంబర్ ఎండీ సయ్యద్,సీనియర్ నాయకులు గుమ్మడి సమ్మయ్య,సర్పంచ్ మల్లెల రణధీర్,రాజం సారంగం,వజ్జ రమేష్,మల్లెల రాము,లక్ష్మణ్,మెకానిక్ కృష్ణ,మౌలాన తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచేందుకు కృషి చేయాలి
## 6వ జోనల్ స్థాయి క్రీడల ముగింపు సమావేశంలో పీఓ



**ఏటూరు నాగారం, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని, విజేతలుగా నిలిచిన విద్యార్థులు రాబోయే రాష్ట్ర స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల క్రీడా పాఠశాల, కళశాల ఆవరణలో 6వ జోనల్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడలలో విజేతలకు ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కబడ్డీ అండర్ 14 విభాగంలో ఏటూర్‌నాగారాకి ప్రథమ బహుమతి, వరంగల్‌కు ద్వితీయ బహుమతి, కబడ్డీ అండర్ 17 విభాగంలో మహబూబాబాద్‌కు ప్రథమ, వరంగల్‌లకు ద్వితీయ బహుమతి, ఖో … ఖో అండర్ 19 విభాగంలో ఏటూర్‌నాగారం ప్రథమ బహుమతి, కాటారం ద్వితీయ బహుమతి, ఖో .. ఖో అండర్ 17 విభాగంలో ఏటూర్‌నాగారం ప్రథమ బహుమతి, కాటారం ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నారు. వాలీబాల్ 19 విభాగంలో ఏటూర్‌నాగారం ప్రథమ బహుమతి, కాటారం ద్వితీయ బహుమతి, అండర్ 17 విభాగంలో ఏ టూర్‌నాగారం ప్రథమ బహుమతి, దామర వంచ ద్వితీయ బహుమతి, అండర్ 14 విభాగంలో ములుగుకు ప్రథమ బహుమతి, ఏటూర్‌నాగారం ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నారు. హ్యాండ్ బాల్ 19 విభాగంలో కాటారం ప్రథమ బహుమతి, ఏటూర్‌నాగారం ద్వితీయ బహుమతి, అండర్ 17 విభాగంలో కాటారం ప్రథమ, అశోక్‌నగర్‌కు ద్వితీయ బహుమతి, అండర్ 14 విభాగంలో కాటారం ప్రథమ, దామరవంచ ద్వితీయ బహుమతులు దక్కించుకున్నాయి. ఫుడ్ బాల్ అండర్ 19 విభాగంలో హుస్నాబాద్‌కు ప్రథమ, దామర వంచకు ద్వితీయ బహుమతులు, అండర్ 17 విభాగంలో కాటారం ప్రథమ,, ఏటూర్‌నాగారం ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నారు. బాల్ బ్యాట్మెంట్ అండర్ 17 విభాగంలో మహబూబాబాద్‌కు ప్రథమ, ఏటూర్‌నాగారానికి ద్వితీయ బహుమతులు దక్కాయి. అండర్ 14 విభాగంలో ఏటూర్‌నాగారం ప్రథమ, దామర వంచ ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నాయి. టెన్నిక్వాయిట్ అండర్ 17 విభాగంలో దామర వంచ ప్రథమ బహుమతి, హుస్నాబాద్ ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నారు. గేమ్స్ విభాగంలో మెగా చాంపియన్ షిఫ్‌ను టిటిడబ్ల్యూ ఆర్‌జేసి (బాయ్స్) ఏ టూర్‌నాగారం కైవశం చేసుకున్నారు. అథ్లెటిక్స్ విభాగంలో మెగా ఛాంపియన్ షిప్‌ను టిటి డబ్ల్యూ ఆర్‌ఎస్ సైనిక్ స్కూల్ అశోక్ నగర్ కైవశం చేసుకోగా, పీఓ అంకిత్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. పైన తెలిపిన విభాగాలలో గెలుపొందిన విజేతలను పీఓ అంకిత్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరాజు, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, పీడీ రామణ, వివిధ కళాశాలల పీడీలు, పీఈటీలు , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## కేసుల పరిష్కారం త్వరగా పూర్తవుతాయి హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**మరిపెడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మండలంతో పాటు సీరోలు, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు పోలీస్ స్టేషన్లకు చెందిన కేసులు సత్వర పరిష్కారానికి నోచుకోనున్నారు. మరిపెడ సర్కిల్ పరిధిలోని కేసులు పెండింగ్‌లో ఉండడంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన హైకోర్టు సబ్ కోర్టుకు అనుమతి మంజూరు చేసింది. మరో నాలుగు నెలల్లో ప్రజలకు న్యాయస్థాన సేవలు అందనున్నాయి. మండలంలో జూనియర్ సివిల్ కోర్టు ఎంపి కవిత మరియు డోర్నకల్ నియోజక వర్గం ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ కృషి ఫలితంగానే ఏర్పాటు కానుంది. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### అందుబాటులోకి న్యాయసేవలు



**జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు**

మరిపెడ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో కొన్ని నెలల్లో సబ్‌కోర్టు రానుంది. ఈ పరిధిలోని రియల్టర్స్, భూవివాదాలు, తదితర క్రిమినల్ కేసులు సత్వరం పరిష్కారం కానున్నాయి.

### కేసులకు సత్వరమే పరిష్కారం లభిస్తుంది
### మరిపెడ సిఐ. ఎన్ సాగర్



మున్సి పాలిటీ కేంద్రంలో సబ్ కోర్టు ఏర్పాటు చేయడం ద్వారా పెండింగ్‌లో ఉన్న కొన్ని వేల కేసులకు సత్వరమే పరి ష్కారం దొరుకుతుంది. ఐదు మండలాల ప్రజలకు, అధికారులకు ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది.

# జిల్లా పరిధిలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ల మార్పు

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని జిల్లా పోలీస్ కార్యాలయం, మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ల పరిధిలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు మార్పు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గతంలో పోలీస్ అధికారుల వద్ద ఉన్న అధికారిక ఫోన్ నెంబర్లు ఇక నుండి పనిచేయవని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ నెల 25 నుంచి పోలీస్ అధికారులకు కేటాయించిన కొత్త ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఫోన్ నెం.87126 56900, ఎస్పీ సిసి నెం. 87126 56899, జిల్లా అదనపు ఎస్పీ నెం.87126 56901, ఏఆర్ డిఎస్పీ1 నెం. 87126 56907, ఏఆర్ డిఎస్పీ2 నెం. 87126 56908, మహబూబాబాద్ డిఎస్పీ నెం. 87126 56904, తొర్రూరు డిఎస్పీ నెం. 87126 56905, టాస్క్‌ఫోర్స్ సిఐ నెం. 87126 56913, ఆర్ఐ నెం. 87126 56915, మహబూబాబాద్ టౌన్ సిఐ నెం. 87126 56930, మహబూబాబాద్ టౌన్ ఎస్సై నెం. 87126 56931, మహబూబాబాద్ టౌన్ ఎస్సై1 నెం. 87126 56932, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నెం. 87126 56933, మహబూబాబాద్ ట్రాఫిక్ ఎస్సై నెం. 87126 56934, మహబూబాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై నెం. 87126 56935, మహబూబాబాద్ భరోసా సెంటర్ ఎస్సై నెం. 87126 56936, డోర్నకల్ సిఐ నెం. 87126 56940, డోర్నకల్ ఎస్సై నెం. 87126 56941, డోర్నకల్ పోలీస్ స్టేషన్ నెం. 87126 56942, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై నెం. 87126 56952, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నెం. 87126 56953, కేసముద్రం ఎస్సై నెం. 87126 56954, కేసముద్రం పోలీస్ స్టేషన్ నెం. 87126 56955, కురవి ఎస్సై నెం. 87126 56956, కురవి పోలీస్ స్టేషన్ నెం. 87126 56957, గూడూరు సిఐ నెం. 87126 56960, గూడూరు ఎస్సై నెం. 87126 56962, గూడూరు పోలీస్ స్టేషన్ నెం. 87126 56963, కొత్తగూడ ఎస్సై నెం. 87126 56964, కొత్తగూడ పోలీస్ స్టేషన్ నెం. 87126 56965, గంగారం ఎస్సై నెం. 87126 56966, గంగారం పోలీస్ స్టేషన్ నెం. 87126 56967, బయ్యారం సిఐ నెం. 87126 56970, బయ్యారం ఎస్సై నెం. 87126 56972, బయ్యారం పోలీస్ స్టేషన్ నెం. 87126 56973, గార్ల ఎస్సై నెం. 87126 56974, గార్ల పోలీస్ స్టేషన్ నెం. 87126 56975, దంతాలపల్లి ఎసై ్స నెం. 87126 56976, దంతాలపల్లి పోలీస్ స్టేషన్ నెం. 87126 56977, పెద్ద వంగర ఎస్సై నెం. 87126 56978, పెద్దవంగర పోలీస్ స్టేషన్ నెం. 87126 56979, తొర్రూరు సిఐ నెం. 87126 56980, తొర్రూరు ఎస్సై1 నెం. 87126 56982, తొర్రూరు ఎస్సై2 నెం. 87126 56983, తొర్రూరు పోలీస్ స్టేషన్ నెం. 87126 56984, నెల్లికుదురు ఎస్సై నెం. 87126 56985, నెల్లికుదురు పోలీస్ స్టేషన్ నెం. 87126 56986, నర్సింహులపేట ఎస్సై నెం. 87126 56987, నరి ్సంహులపేట పోలీస్ స్టేషన్ నెం. 87126 56988, మరిపెడ సిఐ నెం. 87126 56990, మరిపెడ ఎస్సై1 నెం. 87126 56992, మరిపెడ ఎస్సై2 నెం. 87126 56993, మరిపెడ పోలీస్ స్టేషన్ నెం. 87126 56994, సీరోలు ఎస్సై నెం. 87126 56995, సీరోలు పోలీస్ స్టేషన్ నెం. 87126 56996, చిన్నగూడూరు ఎస్సై నెం. 87126 56997, చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ నెం. 87126 56998, జిల్లా పరిధిలో ఫిర్యాదు కోసం నెం. 87126 56999, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ పబ్లిక్ రిలేషన్ అధికారి (పిఆర్వో) నెం. 87126 56968 నెంబర్లకు ఆయా పరిధిలో సమస్యలను తెలపాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఖిలావరంగల్‌ను సందర్శించిన ఒరిస్సా హైకోర్టు చీఫ్ జస్టిస్



**ఖిలావరంగల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త** చారిత్రాత్మకమైన ఖిలావరంగల్ కోటను ఆదివారం ఒరిస్సా హైకోర్టు చీఫ్ జస్టిస్ అరవింద్ సిన్హా వారి కుటుంబ సభ్యులతో కలిసి కోటను సందర్శించి కోట అందాలను వీక్షించారు. ఈ సందర్భంగా వారికి తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ వారికి కాకతీయుల చరిత్రను కోట ప్రాముఖ్యతను కాకతీయుల పరాక్రమాలను వారికి పరిపాలన గురించి వివరించారు. అనంతరం వారు స్వయంభు దేవాలయాన్ని, ఏకశిలా కొండను, రాతికోట, మట్టికోట అక్కాచెల్లెళ్ల బావులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వారి వెంట వరంగల్ తహశీల్దార్ సత్యపాల్, ఖిలా వరంగల్ డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఆర్ఐ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పోలీస్ అధికారులు వారి వెంట పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో అనిల్ ప్రతిభ



**గూడూరు, ప్రభాతవార్త** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో మండలంలోని కోబల్‌తండా శివారు మూడు గుడిశెలతండాకు చెందిన బోడ అనిల్ తన ప్రతిభను ప్రదర్శించి రజత పతకం సాధించాడు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న అనిల్ అండర్-18 జావలిన్‌త్రో విభాగంలో పాల్గొన్నాడు. వివరాలిలా ఉన్నాయి. ములుగు అథ్లెటిక్ ్స అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలోని జెఎన్‌స్టేడియ ంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన జావెలిన్‌త్రో విభాగంలో మహబూబాబాద్ జిల్లా పక్షాన అనిల్ పాల్గొని 41.33 మీటర్ల లక్ష్యాన్ని సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈమేరకు తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు అనిల్‌కు సిల్వర్ మెడల్‌తో పాటు మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేసినట్లు కోచ్ చంద్రగిరి శివకుమార్ తెలిపారు. తన వద్ద శిక్షణ పొందుతున్న అనిల్ మహబూబాబాద్ జిల్లా పక్షాన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ద్వితీయస్థానం సాధించి సిల్వర్ మెడల్ సాధించడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్న శివకుమార్ ఈ సందర్భంగా అనిల్‌ను అభినందించారు.

# వైద్యరంగంలో డా.ఉషారాణి సేవలు మరువలేనివి

**నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త** నర్సంపేట ప్రాంతంలో ప్రముఖ డాక్టర్ చామర్తి ఉషారాణి చేసిన సేవలను మరువలేనివని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, అందరికి సుపరిచితులు, ఆకస్మికంగా మృతిచెందిన డా.చామర్తి ఉషారాణి సంతాప సభను బంధు మిత్రులు నర్సంపేట సిటిజన్ క్లబ్‌లో నిర్వహించగా హాజరైన ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో డాక్టర్ ఉషారాణి అందించిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని కిషన్, కౌన్సిలర్లతో పాటు నర్సంపేట ఐఎంఏ వైద్యుల బృందం, ఇతర సామాజి సేవాకర్తలు, మరియు, పట్టణ ప్రముఖులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం 9వ వార్డులో నివాసం ఉంటున్న ప్రొఫెసర్ గుంటి రవికుమార్ మామగారైన కీర్తిశేషులు జీజుల చంద్రమౌళి ఇటీవల మృతిచెందగా దశదిన కర్మకు హాజరై నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక కౌన్సిలర్లు, రాయుడు కీర్తి దుశ్యంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

